ప్రజాశక్తి

ఆదివారం 30 మార్చి 2025 పేజీలు 8

కర్నూలు నంద్యాల





నేడు ఉగాది.. రేపు రంజాన్...



ఉగాదికి తయారు చేసే పచ్చడి

ఈ నెల 30 ఉగాది, 31న రంజాన్ పండుగ వచ్చింది. ఉగాది పండుగను చైత్ర శుద్ధ పాడ్యమి నాడు జరుపుకుంటారు. దీనిని తెలుగు సంవత్సరాది అని కూడా అంటారు. రంజాన్ నెల రోజుల పాటు ఉపవాసం ఉండి చివరి రోజున రంజాన్ జరుపుకుంటారు. రంజాన్ ఉపవాసాలు ముస్లింలకు ఎంతో పవిత్రమైనవి. ఈ ఉపవాసాలను 'రోజా' అంటారు.



రంజాన్ పర్వదినానికి ముందు రోజు కనిపించే నెలవంక (ఫైల్)

ప్రజాశక్తి - కర్నూలు డెస్క్

ఉగాది పండుగ తెలుగువారికి ప్రత్యేకమైన పండుగ. దీనిని తెలుగు సంవత్సరాది అని కూడా అంటారు. ఈ పండుగను చైత్ర శుద్ధ పాడ్యమి నాడు జరుపుకుంటారు. ఉగాది ప్రాముఖ్యతేమంటే నూతన సంవత్సరం ప్రారంభం. ఉగాది రోజున తెలుగు సంవత్సరం మొదలవుతుంది. తెలుగు ప్రజలంతా ఈనెల 30 ఆదివారం ఉగాది పండుగను నిర్వహిస్తారు.

ప్రకృతి పండుగ: వసంత రుతువు ప్రారంభంలో ప్రకృతి కొత్త చిగుళ్లతో కళకళలాడుతూ ఉంటుంది. ఈ సమయంలో ఉగాది పండుగ జరుపుకుంటారు.

పంచాంగ శ్రవణం: ఈ పండుగ రోజున పంచాంగ శ్రవణం చేయడం ఆనవాయితీ.

ఉగాది రోజు చేసేవి: వేకువనే నిద్ర లేచి తలస్నానం చేస్తారు. ఇంటిని శుభ్రం చేసి మామిడి తోరణాలతో అలంకరిస్తారు. కొత్త బట్టలు ధరించి దేవుడిని పూజిస్తారు. ఉగాది పచ్చడిని తయారు చేసి అందరికీ పంచుతారు. పంచాంగ శ్రవణం వింటారు. పేదవారికి దానధర్మాలు చేస్తారు. షడ్రుచుల సమ్మేళనంతో తయారు చేసే ఉగాది పచ్చడి ఈ పండుగ ప్రత్యేకత.

ఉగాది పచ్చడి ప్రాముఖ్యత: ఉగాది పచ్చడిలో ఉండే తీపి, పులుపు, కారం, ఉప్పు, చేదు, వగరు అనే ఆరు రుచులు జీవితంలోని కష్టసుఖాలకు సంకేతం. జీవితంలో ఎదురయ్యే అన్ని అనుభవాలను సమానంగా స్వీకరించాలని ఈ పచ్చడి చెబుతుంది.

పురాణాల ప్రకారం ఉగాది ప్రాముఖ్యత: చైత్ర శుద్ధ పాడ్యమి రోజున బ్రహ్మదేవుడు సృష్టిని ప్రారంభించాడని నమ్ముతారు. మత్స్యావతారం ధరించిన విష్ణువు సోమకుడిని సంహరించి వేదాలను బ్రహ్మకు అప్పగించిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ పండుగను జరుపుకుంటారు. శాలివాహనుడు పట్టాభిషిక్తుడైన రోజు కూడా ఇదేనని చెబుతారు. ఉగాది పండుగ తెలుగువారి సంస్కృతి, సంప్ర దాయాలకు ప్రతీక. ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు.

రేపు రంజాన్

రంజాన్ పండుగ ముస్లింలకు అత్యంత పవిత్రమైన పండుగ. దీనిని ఈదుల్ ఫితర్ అని కూడా అంటారు. రంజాన్ నెల మొత్తం ఉపవాసాలుండి చివరిరోజున ఈ పండుగను జరుపుకుంటారు. ఈనెల 31న రంజాన్ పండుగను చేసుకుంటారు.

రంజాన్ ప్రాముఖ్యత: రంజాన్ ఉపవాసాలు ముస్లింలకు ఎంతో పవిత్రమైనవి. ఈ ఉపవాసాలను 'రోజా' అంటారు. ఈ మాసంలో ముస్లింలు తెల్లవారు జాము నుంచి సూర్యాస్తమయం వరకు ఆహారం, నీరు ముట్టుకోకుండా ఉపవాసం ఉంటారు. ఈ ఉపవాసాలు ఆత్మశుద్ధికి, దైవచింతనకు, పేదల కష్టాలను అర్థం చేసుకోవడానికి దోహదపడతాయి. ఈ పండుగ దానధర్మాలకు, పేదవారికి సహాయం చేయడానికి ప్రాముఖ్యతనిస్తుంది. రంజాన్ మాసంలో ఖురాన్ అవతరించిందని ముస్లింలు విశ్వసిస్తారు.

రంజాన్ వేడుకలు: రంజాన్ నెల చివరిలో చంద్రుడు కనిపించిన తర్వాత మరుసటి రోజు రంజాన్ పండుగను జరుపుకుంటారు. పండుగ రోజున ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) చేస్తారు. ఈద్గాలలో సామూహిక ప్రార్థనలు చేస్తారు. పేదలకు దానధర్మాలు చేస్తారు. స్నేహితులు, బంధువులతో కలిసి విందు భోజనాలు చేస్తారు. పిల్లలు కొత్త దుస్తులు ధరించి సంబరాలు చేసుకుంటారు. రంజాన్ ప్రేమ, దాతృత్వం, సోదర భావానికి ప్రతీక.

తాగునీటి ఎద్దడిపై నివేదిక ఇవ్వండి

- కర్నూలు కలెక్టర్ పి.రంజిత్ బాషా (వార్త 8వ పేజీలో..)

సహకారం ఆయన నైజం

- ఉద్యోగం చిన్నదైనా మనసు పెద్దది (వార్త7వ పేజీలో..)

ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి

- నంద్యాల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి



గోస్పాడు మండలం జిల్లెల గ్రామంలో రైతు కర్రెద్దుల బాల మద్దిలేటి చేపట్టిన ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ (వార్త 3లో..)

జిల్లా ప్రజలకు మంత్రులు, కలెక్టర్ ఉగాది శుభాకాంక్షలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఈ ఏడాదంతా జిల్లా ప్రజలు సుఖఃసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాలు శనివారం ఒక ప్రకటన ద్వారా ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, ఎంఎల్సీలు, ఎమ్మెల్యేలు ఉగాది పండుగ పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికులకు.. ఉగాది, రంజాన్ కానుక పంపిణీ

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్ : మండలంలోని పార్నపల్లె సర్పంచి షేక్ షబ్బీర్ అహ్మద్, పంచాయతీ కార్యదర్శి వెంకట్రాముడు పారిశుధ్య కార్మికులకు ఉగాది, రంజాన్ సందర్భంగా 24 రకాల నిత్యావసర సరుకులను శనివారం పంపిణీ చేశారు. సర్పంచి షేక్ షబ్బీర్ అహ్మద్ మాట్లాడుతూ గ్రామంలో నిరంతరం పారిశుధ్య కార్మికులుగా పని చేస్తున్న మా సిబ్బందికి ఉగాది, రంజాన్ కానుకగా 24 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. కిట్టులో బెల్లం, కంది పప్పు, శనగపప్పు, వంటనూనె, గోధుమపిండి, చక్కెర, ఉప్మారవ్వ లాంటి 24 రకాల నిత్యావసర సరుకులు ఉన్నాయని తెలిపారు. పండగకు ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు కలవకుండా తమ వంతు సహాయంగా వారికి సరుకులు పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకట్రాముడు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ

ప్రజాశక్తి - సిరివెళ్ళ : ఉగాది పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శిరివెళ్ళలోని మారెమ్మ ఆలయం వద్ద ఇతర భద్రతా ఏర్పాట్లను ఆళ్ళగడ్డ డీఎస్పీ కె. ప్రమోద్, శిరివెళ్ల సీఐ వంశీధర్ , ఎస్ఐ పీరయ్య లతో కలిసి శనివారం పరిశీలించారు. ట్రాఫిక్ నియంత్రణ అలాగే ఆలయం వద్ద బందోబస్తు ఇతర ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని డీఎస్పీ ఆదేశించారు. డ్రోన్ కెమెరాలతో నిఘాను ఏర్పాటు చేశామని, ఎవరైనా అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నిస్తే మాత్రం గట్టి చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి - బేతంచర్ల : రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి లంక సుబ్బరాయుడు, మండల గౌరవ అధ్యక్షులు నీలి వెంకట కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఆర్ఎస్ రంగాపురం, అంబాపురం గ్రామాల్లోని రైతులతో ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి రామ్మోహన్ ఆధ్వర్యంలో ఆయన శనివారం సమావేశమై మాట్లాడారు. ఈ ఏడాదైనా మంచి వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండాలని, మంచి దిగుబడులు రావాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో రంగాపురం గ్రామ యువ రైతులు నారాయణ రెడ్డి, మధు కుమార్, మహమ్మద్ రఫి, మల్లికార్జున, నాగేంద్ర, కార్తీక్, బంకు కృష్ణారెడ్డి, వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

కాలనీల్లో సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి -పాములపాడు : మండల పరిధిలోని వివిధ గ్రామాల కాలనీల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి డి సోమన్న డిమాండ్ చేశారు. జూటూరు గ్రామంలోని జగనన్న కాలనీ సిపిఎం సభ్యులు శనివారం పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకొని మాట్లాడారు. కాలనీలో రాత్రి వేళలో వీధిలైట్లు వెలగడం లేదని, రోడ్లు సక్రమంగా లేవని, పారిశుధ్య పనులు సక్రమంగా చేయడం లేదని విమర్శించారు. సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పోరుబాట తప్పదని హెచ్చరించారు. అలాగే ఎన్‌హెచ్ హైవే రోడ్డు వేయడంతో కాలనీ దగ్గర డివైడర్ ఏర్పాటు చేసి ఆర్టీసీ బస్సులు ఆపేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్కూలు పిల్లలు, వయోవృద్ధులు కిలోమీటర్ దూరం వెళ్లి బస్సు ఎక్కాల్సి రావడంతో ప్రమాదాలకు గురవుతున్నామని కాలనీవాసులు సుశీలమ్మ, నూర్‌బాష, వెంకటేశ్వర్లు తమ దృష్టికి తెచ్చారన్నారు.

పేదల దాహం తీర్చేందుకు చలివేంద్రం

ప్రజాశక్తి - పగిడ్యాల : పేద ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు జడ్‌పిటిసి పుల్యాల దివ్య పేర్కొన్నారు. బస్టాండు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జడ్‌పిటిసి పుల్యాల దివ్య, సర్పంచి పెరుమళ్ళ శేషన్న శనివారం ప్రారంభించి మాట్లాడారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని బస్టాండ్ ప్రాంగణంలో చలివేంద్రంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రాలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉపేంద్ర రెడ్డి, భాస్కర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, రత్నమన్న పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భక్తి భావంతో మెలగాలి

ప్రజాశక్తి - కొత్తపల్లి : ప్రతి ఒక్కరూ పుణ్యక్షేత్రాల్లో ఆధ్యాత్మిక భక్తి భావంతో మెలగాలని కర్నూలు జిల్లా పోక్సో జడ్జి లక్ష్మీ రాజ్యం పేర్కొన్నారు. మండలంలోని శివపురం గ్రామ శివారులో వెలసిన కొలనుభారతి క్షేత్రాన్ని ఆమె శనివారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీనివాసశర్మ ఆలయ సంప్రదాయంతో ఆమెకు స్వాగతం పలికారు. అలాగే ఆమెకు సరస్వతి అమ్మవారి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లోని సప్తశివాలను సందర్శించారు. అక్కడే ఉన్న ఘారఘోషిని నదిని తిలకించి ఆలయ చరిత్రను తెలుసుకున్నారు. ఆధ్యాత్మికతకు కొలనుభారతి దేవి ఆలయం పుట్టినిల్లులా ఉందన్నారు. ఇంతటి పవిత్రత ఉన్న ఆలయాన్ని దర్శించుకోవడం ఆనందాన్ని ఇస్తుందన్నారు.

సాంస్కృతిక ప్రదర్శనలో.. ప్రభుత్వ డిగ్రీ విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్ : జిల్లా స్థాయిలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శన పోటీల్లో పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ సునీత శనివారం పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ... యూత్ ఫెస్టివల్ 2025గాను నంద్యాల జిల్లా ఎస్ఆర్బి కేంద్ర కళాశాల, పిఎస్‌పి, కెవిఎస్‌సి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 28న నిర్వహించిన జిల్లా స్థాయి సాంస్కృతిక ప్రదర్శన పోటీల్లో తమ కళాశాలకు చెందిన తృతీయ సంవత్సరం బిజెడ్‌సి విద్యార్థిని బి. హేమలత సోలో జానపద నృత్యంలో ద్వితీయ బహుమతిని సాధించినట్లు తెలిపారు. జానపద నృత్యంలో బి హేమలత, ఎం శ్రావణి, బి. కృష్ణవేణి బిజెడ్‌సి తృతీయ సంవత్సరం విద్యార్థినులు ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారని తెలిపారు. విజేతలైన విద్యార్థినులను ప్రిన్సిపల్, సిబ్బంది అభినందించి ప్రశంసా పత్రాలను, షీల్డ్ అందజేశారు. కార్యక్రమానికి విద్యార్థినులకు కన్వీడియన్లుగా భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు సి సుమలత, వ్యాయామ అధ్యాపకురాలు షేక్ ఆసిఫ్ బాషా వ్యవహరించారని తెలిపారు.

'ఉపాధి' వేతనాలకు ఎదురుచూపులు

- మూడు నెలలుగా మంజూరు కాని వైనం - పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కూలీలు

ప్రజాశక్తి - బనగానపల్లె

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలు చేసిన పనులకు వేతనాల కోసం మూడు నెలల నుండి ఎదురుచూస్తున్నారు. ఖరీఫ్ వ్యవసాయ పనులు డిసెంబరులోనే ముగియడం, మండలంలో రబీ సాగు నామమాత్రంగానే వుండడంతో కొద్దిమంది కూలీలకు మాత్రమే పొలం పనులు లభిస్తున్నాయి. దీంతో ఎక్కువ మంది కూలీలు ఉపాధి పనులపైనే ఆధారపడ్డారు. జనవరి మొదటి వారం నుండి చెరువులు, ఇతర సాగునీటి వనరుల్లో పూడికతీత పనులు చేస్తుండగా ఇంతవరకు ఒక్కసారి కూడా వేతనాలు బ్యాంకు ఖాతాల్లో పడలేదు. ఉగాది పండగకు సరుకులు ఎలా తెచ్చుకోవాలో అర్థం కావడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బనగానపల్లె మండలంలో 1800 నుండి 2 వేల మంది ఉపాధి పనులకు వెళ్తున్నారు. ఉపాధి కింద ఫారంపాండ్స్, చెరువులు, కుంటలు, పంట కాలువల పూడికతీత పనులు, ముళ్ళకంపల తొలగింపు, మట్టిరోడ్లు తదితర పనులను చేస్తున్నారు. కూలీలకు రోజుకు రూ.300 వేతనం నిర్ణయించారు. పనులకు వెళ్తున్న కూలీలకు మాత్రం వేతనాలు నెలల తరబడి రావడం లేదు. జనవరి మొదటి వారంలో మాత్రమే ఉపాధి వేతనాలు చెల్లించారు. ఆ తర్వాత నుండి ఇప్పటి వరకు వేతనాలు మంజూరు చేయలేదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారానికి ఒకసారి ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించాలి. అయితే నెలల తరబడి వేతనాలు చెల్లించడం లేదు. ఉగాది పండుగకు సరుకులు కొనడానికి డబ్బులు లేక కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పండగ సమీపిస్తున్నా వేతనాలు రాకపోవడంతో తాము పండగ ఎలా చేసుకునేదని ఉపాధి కూలీలు మదన పడుతున్నారు. తెలుగువారి మొదటి పండుగ ఉగాది. ఈ పండుగకు ప్రతి కుటుంబం కొత్త బట్టలను కొనుగోలు చేస్తారు. పండుగను ఆర్భాటంగా నిర్వహిస్తారు. కానీ మూడు నెలల నుండి వేతనాలు రాకపోవడంతో పండుగా పూట కూడా పచ్చడి మెతుకులే అని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి ఉపాధి వేతనాలు చెల్లించాలని ఆదుకోవాలని కూలీలు కోరుతున్నారు.

10 వారాల నుండి వేతనాలు రావడం లేదు

- వెంకటలక్ష్మమ్మ, ఉపాధి కూలీ, పెద్దరాజుపాలెం




పది వారాల నుండి చెరువుల్లో, కుంటల్లో పూడిక తీతవేత పనులు, ఫారంపాండ్స్, పంట కాలువల పనులను చేస్తున్నాం. వారాల తరబడి పనులు చేస్తున్నా వేతనాలు మాత్రం రావడంలేదు. పూట గడవడం కష్టంగా మారింది. నిత్యవసర వస్తువులు, కూరగాయలు అప్పులు చేసి తెచ్చుకుంటున్నాం. వ్యవసాయ పనులు లేక ఉపాధి పనులకు వెళ్తున్నాం. ఉగాది పండుగ దగ్గరకొస్తుంది. సరుకులు తెచ్చుకుందామంటే వేతనాలు రాలేదు. చేసిన అప్పులు తీర్చకపోవడంతో అప్పులు ఇవ్వడం లేదు. అధికారులు స్పందించి ఉగాది పండుగ కైనా బిల్లులు విడుదల చేయాలి.

ఉపాధి కూలీల వేతనాలు వెంటనే చెల్లించాలి

- జెవి సుబ్బయ్య, సిఐటియు డివిజన్ కార్యదర్శి

ఉపాధి హామీ పథకం కూలీలకు వెంటనే వేతనాలు మంజూరు చేయాలి. మూడు నెలల నుండి ఉపాధి కూలీలు పనులకు వెళ్తున్నా వేతనాలు చెల్లించడం లేదు. ప్రభుత్వం కూలీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. ఉగాది పండుగ పూట కూలీలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధి కూలీల వేతనాలు చెల్లించాలి.



రోడ్డు భద్రతపై అవగాహన

ప్రజాశక్తి - పాములపాడు : డీఐజీ, జిల్లా ఎస్పీ సూచనలతో రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు హెడ్‌కానిస్టేబుల్ అల్లబకాస్ శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు, స్థానిక ప్రజలకు హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించినట్లు తెలిపారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సి బుక్స్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో ఓవర్ లోడ్ ఎక్కించుకోరాదని వారికి సూచించారు. 100కాల్, రోడ్డు సేఫ్టీ అవేర్నెస్‌పై ప్రతి ఒక్కరూ చైతన్యం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ కాజా, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి రుద్రవరం : మండలం పంచాయతీ కార్యదర్శుల మండల నూతన సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మండల పంచాయతీ కార్యదర్శులు సంఘం అధ్యక్షులుగా అబ్బాల పాములేటి, ఉపాధ్యక్షులుగా అరవింద నాయక్, కార్యదర్శులుగా షాహినూర్, వడ్డే రామకృష్ణ, సహాయ కార్యదర్శి శశికళ, కోశాధికారి గొల్ల పాములేటి, కార్యవర్గ సభ్యులుగా ప్రభాకర్, నరసింహా శర్మ, శివకృష్ణ, మహేష్, హరికృష్ణ, ఆదిలక్ష్మి, కొండయ్య, గోపాల్, మల్లికార్జున రెడ్డి, మౌనికలను ఎన్నుకున్నారు.

ట్రాఫిక్ నియమాలు పాటించాలి : ఎస్ఐ

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

శ్రీశైలం, మహానంది పుణ్యక్షేత్రాలకు వెళ్లే యాత్రికులు, ప్రయాణికులు ట్రాఫిక్ నియమాలు పాటించాలని ఎస్ఐ జగన్మోహన్ సూచించారు. నంద్యాల, ఆత్మకూరు ప్రధాన రహదారి పూర్తి రద్దీగా ఉంటుందని వాహనదారులు గమనించాలని ఎస్ఐ తెలిపారు. శనివారం సాయంత్రం బండి ఆత్మకూరు ఏసన్న చర్చి వద్ద వాహనదారులతో మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఏప్రిల్ నెల నుండి కఠిన తరం చేయనున్నట్లు చెప్పారు. వాహనదారులు నిబంధనల ప్రకారం వాహనాలు నడపాలని ఆయన కోరారు.

జనసేన పార్టీని బలోపేతం చేస్తాం



ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : తాలూకాలో ఇరిగెల సోదరుల ఆధ్వర్యంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేస్తామని జనసేన పార్టీ రాయలసీమ జోన్ ఎలక్షన్ కమిటీ సభ్యులు మాబు హుస్సేన్ తెలిపారు. ఆళ్లగడ్డ జనసేన పార్టీ ఇన్చార్జి ఇరిగెల రాంపుల్లారెడ్డి మరియు ఇరిగెల సోదరుల ఆదేశాల మేరకు స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం ప్రజలకు జనసేన పార్టీ తరపున తెలుగు కొత్త సంవత్సరం విశ్వావసు నామ ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ అలాగే రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి ఈద్ జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. జనసేన పార్టీ ఇంచార్జ్ ఇరిగెల రాంపుల్లారెడ్డి, బ్రదర్స్ ఆధ్వర్యంలో జనసేన పార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాలవాడ మండలం జనసేన నాయకులు దూదేకుల కొట్టో బాబు, తాలూకా ఎస్సీ సెల్ నాయకులు డాలు రత్నమయ్య, ఎంవి నగర్ కౌన్సిలర్ గురుమూర్తి, సాదక్, హుస్సేన్ వలి తదితరులు ఉన్నారు.


వేలం పాటల్లో గిరిజన యువకునికి అన్యాయం

ప్రజాశక్తి - మహానంది : మహానంది పుణ్యక్షేత్రంలో శనివారం నిర్వహించిన బహిరంగ వేలం పాటల్లో గిరిజనునకు కేటాయించిన దుకాణానికి మద్దతు పలికినందుకు వీరంగం నెలకొంది. వివరాల్లోకి వెళితే.. మహానంది పుణ్యక్షేత్రంలో వేలం పాటల్లో ఒక వ్యాపారి కుయుక్తులతో నిరుపేదలకు అన్యాయం జరిగింది. తోపుడుబండ్లకు, దుకాణాలకు జరిగిన బహిరంగ వేలాలలో కొంత అమౌంట్ పెంచి ఎవరి స్థలాలకు వారే తీసుకొని నిర్ణయించుకున్నారు. అన్ని సజావుగా జరుగుతుండగా ఒక గిరిజన యువకుని స్థలం షాప్ నెం.43 విషయమై లోకల్ నాయకులు పోటీకి రావడంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. గిరిజన యువకునికి సపోర్ట్ పోయినందుకు గ్రామ నాయకులు ముకుమ్మడిగా దాడికి దిగారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి సమస్య జటిలం కాకుండా, జనాలను చెల్లాచెదురు చేశారు. గిరిజన యువకునికి న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

ఈకేవైసీ గడువు పెంచాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఆత్మకూర్ : రేషన్ కార్డుల్లో ఈకేవైసీ గడువును మరో మూడు నెలలు పొడిగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నరసింహ నాయక్, పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, మండల కార్యదర్శి పి సుధాకర్‌లు ప్రభుత్వాన్ని కోరారు. పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ రత్నరాధికకు వినతి పత్రం అందజేసి వారు మాట్లాడారు. కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకపోగా ఉన్న కార్డులను కుదించేందుకు ఈ నెలాఖరులోపు ఈకేవైసీ ఖచ్చితంగా చేయించాలని లబ్దిదారులను భయాందోళనకు గురి చేయడం తగదన్నారు. అద్దె ఇళ్లల్లో ఉన్న కార్డుదారులు రేషన్ కార్డులో ఈకేవైసీ చేయించుకునేందుకు లబ్దిదారులు రేషన్ షాపుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా రేషన్ డీలర్ వద్ద గాని సచివాలయం వద్ద గాని ఈకేవైసీ చేయించుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో బియ్యం చెక్కరతో పాటు కందిపప్పు, 18 రకాల నిత్యావసర వస్తువులను అందించాలని, ఈకేవైసీ గడువును జూన్ నెలాఖరు వరకు పెంచాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ నాయకులు డి. రామ్‌నాయక్, షేక్ ఇస్మాయిల్, ఏ సురేంద్ర, వీరన్న, చిన్న అంబయ్య, సామేలు, నూర్ అహ్మద్ పాల్గొన్నారు.

టిడిపిలోనే బిసి, ఎస్‌సి, ఎస్‌టి మైనార్టీలకు గుర్తింపు : మంత్రి




టిడిపి జెండాను ఆవిష్కరిస్తున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి బాట పట్టాలన్నా, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలన్నా, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు గుర్తింపు రావాలన్నా టిడిపి పాలనలోనే సాధ్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని బీసీ గుర్రెడ్డి కాలనీలో టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ 1982 మార్చి 29న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపిస్తే విజయవంతంగా 42 సంవత్సరాలు పూర్తి చేసుకుని 43 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు మంత్రి అభినందనలు తెలిపారు. సుధీర్ఘ రాజకీయ ప్రస్థానంలో పార్టీ ఎన్నో అవమానాలు, ఒత్తిడులు, ఒడిదుడుకులు ఎదుర్కొని కార్యకర్తలు ఇచ్చే మనోధైర్యంతో ముందుకు సాగుతుందన్నారు. ఎంతమంది దుష్టశక్తులు అడ్డువచ్చినా, తిరిగి 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంలో కార్యకర్తలు, నాయకుల పాత్ర మరువలేనిదన్నారు. అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు ప్రజాస్వామ్యయుతంగా సాగించే ప్రజా పాలనకు తామంతా సహకరిస్తున్నా మన్నారు. కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాసిం బాబు, పాతపాడు సర్పంచి బెడదల మహేశ్వరరెడ్డి, యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌళేశ్వర రెడ్డి, కుక్కలగంట చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులు నర్ల మదనమోహన్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కష్ణా నాయక్, నాయకులు రాయలసీమ సలాం, సంగు శంకేశ్వర రెడ్డి, లాయర్ నాగేంద్ర రెడ్డి, టిప్‌టాప్ కలాం, అల్తాఫ్ హుస్సేన్, ఖాదర్ భాషా, సయ్యద్ హుస్సేన్ నియాజీ, రహీం నాయక్, గౌండ బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే టిడిపి ధ్యేయం : మంత్రి ఎన్‌ఎండి ఫరూక్

నంద్యాల అర్బన్ : పేదల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు శనివారం జిల్లా వ్యాప్తంగా నాయకులు ఘనంగా నిర్వహించారు. నంద్యాలలోని శ్రీనివాస్ సెంటర్ ఎన్టీఆర్ కాంప్లెక్స్ దగ్గర ఎన్టీఆర్ విగ్రహానికి రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టిడిపి కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు జిల్లెల్ల శ్రీరాములు, ఎవిఆర్ ప్రసాద్, నంద్యాల మార్కెట్ యార్డు చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, గ్రామ, వార్డు ఇన్చార్జిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళ్లులర్పిస్తున్న మంత్రి ఫరూక్

విఒఎల అక్రమ తొలగింపులను ఆపాలి

- శ్రీరాములు గౌడ్, దూదేకుల షఫీలను విధుల్లోకి తీసుకోవాలి

- లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

- సిఐటియు, సిపిఎం నేతలు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

విఒఎల అక్రమ తొలగింపులను తక్షణమే ఆపాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.యేసురత్నం, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరావులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండలంలోని మల్యాల గ్రామంలో అక్రమంగా తొలగించిన వివోఏలు ఎ.శ్రీరాములు గౌడ్, దూదేకుల షఫీలను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం నందికొట్కూరులోని ఎంపిడిఒ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు వివోఏల సంఘం నాయకురాలు మహేశ్వరమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్యాల గ్రామంలో గత 27 సంవత్సరాల నుండి 72 పొదుపు లక్ష్మి గ్రూపులుగా ఏర్పాటు చేసి, వారి ద్వారా రూ.30 నుండి రూ.200 వరకు పొదుపు చేయించడంలో ఎలాంటి అవినీతికి, అక్రమాలకు పాల్పడకుండా నిజాయతీగా పని చేసిన శ్రీరాములు గౌడ్, దూదేకుల షఫీలను రాజకీయ కక్షతో తొలగించడం దారుణమన్నారు. గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేయకుండా, గ్రామ ఐక్య సంఘాలతో తీర్మానం చేయకుండా ఏపీఎం శ్రీనివాసులు, అధికార పార్టీ నాయకులు మాటలు విని వివోఏలను తొలగించడం సరైది కాదన్నారు. గ్రామంలో కొంతమంది దొంగ సంతకాలు, దొంగ స్టాంపులు సృష్టించి గ్రామంలో తీర్మానం చేశామని తప్పుడు నివేదిక ఇవ్వడంతో వాటి ఆధారంగా వివోలను తొలగించామని ఏపీఎం చెప్పడం సిగ్గుచేటన్నారు. గ్రామంలో సర్పంచికి తెలపకుండా వివోఏలను తొలగించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వివోఏలు శ్రీరాములు గౌడు, దూదేకుల షఫీలను వెంటనే విధుల్లోకి తీసుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో గ్రామ ఐక్య సంఘాలతో కలిసి నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మకు వినతి పత్రం అందజేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఈ విషయాన్ని పీడీ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి పక్కిరి సాహెబ్, టి గోపాలకృష్ణ, వివోఎల సంఘం నాయకులు రమణ, సతీష్, జయమ్మ, ఎస్తేరమ్మ, ముర్తుజాబి, సలీమా బి, నజిమున్‌బి, శకుంతలమ్మ, కే రమణమ్మ, పకీరమ్మ, రంజాబి, రామేశ్వరమ్మ, ఏ రేణుక, సరోజమ్మ, తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మకు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి

- జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి

- పారిశుధ్యం లోపంపై ఆగ్రహం

ప్రజాశక్తి - గోస్పాడు

రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి, పూర్తిగా ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. శనివారం మండలంలోని జిల్లెల గ్రామంలో రైతు కర్రెద్దుల బాల మద్దిలేటి చేపట్టిన ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ప్రకృతి వ్యవసాయ రైతు బాల మద్దిలేటి మాట్లాడుతూ 6 ఎకరాలలో పలు రకాల దేశవాళీ వరి రకాలను పండిస్తున్నానని, అందులో సుగంధి సోనా, ఇంద్రాణి, ఇల్లవు సాంబ, రత్నచోడి, రాంజీరం, కబీ రాజు సాల్, కజూరు చున్నీ, రమ్మీ గళి, చింతలూరు సన్నలు, కాలజీరాల వల్ల అధిక ఆదాయాన్ని పొందవచ్చున్నారు. ప్రకృతి వ్యవసాయంలో పంట దిగుబడి తగ్గుతుందనే అపోహ రైతులలో ఉందని, సరైన క్రమ పద్ధతిలో ప్రకృతి వ్యవసాయం చేసినట్లయితే మంచి దిగుబడులు వస్తాయన్నారు. పాడి వేరుగా, పంటలు వేరుగా కాకుండా పాడి పంటలు కలిపి చేసుకునే మరింత లాభదాయకంగా ఉంటుందన్నారు. తన వద్ద ప్రకృతి వ్యవసాయంతో పండించిన వరి రకాల సీడ్ కూడా దొరుకుతుందని, ప్రభుత్వం నుంచి కూడా కాస్త సహకారం లభిస్తే ప్రకృతి వ్యవసాయాన్ని జిల్లా వ్యాప్తంగా విస్తరించినందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువుల వాడకంలో పోటీతత్వంగా పెట్టుబడిని పెంచుకుంటున్నారే గానీ నికర ఆదాయాన్ని మాత్రం పొందడం లేదన్నారు. రసాయన ఎరువుల వాడకంలో ఒక ఎకరానికి రూ.50 వేల వరకు పెట్టుబడి అవుతుండగా దిగుబడి రూ.60 వేల వరకు ఉంటుందని, నికర ఆదాయం కేవలం రూ.10 వేలు మాత్రమే ఉంటుందన్నారు. అదే ప్రకృతి వ్యవసాయానికి పెట్టుబడి ఎకరానికి రూ.20 వేలు కాగా దిగుబడి 80 వేల రూపాయల వరకు ఉండి నికర ఆదాయం రూ.60 వేల వరకు ఉంటుందన్నారు. పది రకాల దేశవాళీ వరి రకాలను పండిస్తున్న జిల్లెల్ల రైతు బాల మద్దిలేటిని ఆదర్శంగా తీసుకొని గోస్పాడు మండలంతో పాటు జిల్లా వ్యాప్తంగా రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు ముగ్గు చూపే విధంగా అవగాహన కల్పించాలని మండల, జిల్లా వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అనంతరం రైతు బాల మద్దిలేటి వర్మీ కంపోస్టు తయారీ కేంద్రానికి కాలినడకన వెళ్తూ దారి పొడవునా లోపించిన పారిశుధ్యాన్ని కలెక్టర్ గమనించి పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో ఉపాధి పనులను ప్రారంభించలేదని, ఇప్పటికీ గ్రామ ప్రజలు ఇతర గ్రామాలకు వలస వెళు_న్నారని గ్రామ నివాసి వీర మద్దిలేటి కలెక్టర్‌కు తెలిపారు. సంబంధిత మండల అధికారులను పిలిచి తక్షణమే గ్రామంలో ఉపాధి పనులను ప్రారంభించాలని, ఇప్పటివరకు ఉపాధి పనులను ఎందుకు కల్పించలేకపోయారో కారణాలను అడిగి తెలుసుకున్నారు.

ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

- టిడిపి రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి - కోవెలకుంట్ల



ఉగాది పండగ సందర్భంగా రాష్ట్ర, జిల్లా, కోవెలకుంట్ల ప్రజలకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామ కృష్ణారెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నూతన తెలుగు సంవత్సర మంతా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

నేటి నుండి చౌడేశ్వరి దేవి బ్రహ్మోత్సవాలు

- బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - బనగానపల్లె

నేటి నుండి నందవరం చౌడేశ్వరి దేవి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ జి కామేశ్వరమ్మ తెలిపారు. శనివారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈనెల 30వ తేదీ నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు చౌడేశ్వరి దేవి ఉగాది బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాలకు ఎపి, తెలంగాణ రాష్ట్రాల నుండే గాక కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర నుండి భక్తులు అధిక సంఖ్యలో రానున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేశామన్నారు. దేవస్థానంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆదివారం ఉగాది పండుగను పురస్కరించుకొని అమ్మవారికి ఉదయం గణపతి పూజ, పుణ్య హవాచనం, సాయంత్రం అంకురార్పణ, పంచాంగ శ్రవణం నిర్వహించనున్నట్లు చెప్పారు. సాయంత్రం 5 నుండి 6 వరకు వన్నెర బండ్లు తిప్పుట, 6-30 గంటలకు ప్రాకార రథోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. 31వ తేదీ ఉదయం 9:30 గంటలకు అమ్మవారికి అభిషేకం కుంకుమార్చనలు, రాత్రి 9:30 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవ స్వామి కళ్యాణం, అనంతరం స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం, 10 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, ఏప్రిల్ 1న ఉదయం అమ్మవారికి కుంకుమార్చనలతో ప్రత్యేక పూజలు, సాయంత్రం 4 నుండి రాత్రి 8 గంటల వరకు అమ్మవారి రాయబారది మహోత్సవం జరగనున్నట్లు తెలిపారు. రాత్రి 10 గంటలకు పౌరాణిక నాటక ప్రదర్శన, ఏప్రిల్ 2వ తేదీ ఉదయం అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చన, పసుపు, కుంకుమ, పట్టు వస్త్రాల అలంకరణ, సాయంత్రం 5 గంటలకు ధర్మవరం అభయ హస్త సేవా సమితి వారిచే శ్రీ అన్నమయ్య సంకీర్తన కార్యక్రమం, రాత్రి 12 గంటల నుండి శ్రీ భాస్కరయ్య ఆచార్య అమ్మవారికి దిష్టి చుక్క పెట్టుట, 1 గంట నుండి చౌడేశ్వరి దేవి జ్యోతి మహోత్సవం అంగరంగ వైభవంగా జరగనున్నట్లు తెలిపారు. 3వ తేదీ సాయంత్రం అమ్మవారి రథోత్సవం (పోవడం), 4వ తేదీ సాయంత్రం 4గంటలకు అమ్మవారి రథోత్సవం (రావడం) జరుగుతుందన్నారు. 5వ తేదీ ఉదయం 7 గంటలకు వసంతోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు. చౌడేశ్వరి దేవి దేవస్థానం ఆధ్వర్యంలో నిత్యా అన్నదాన పథకం అమలు చేయనున్నట్లు తెలిపారు.



చౌడేశ్వరి దేవి

ప్రమాదవశాత్తు 200 గొర్రెలు మృతి



ప్రజాశక్తి - పగిడ్యాల

ప్రమాదవశాత్తు కేసీ కెనాల్ గట్టు నుంచి పంట కాల్వలపై పడి 200 గొర్రెలు మృతి చెందిన సంఘటన మండలంలోని ఆంజనేయ నగర్ గ్రామం సమీపంలో శనివారం చోటుచేసుకుంది. గొర్ల కాపరదారులు తెలిపిన వివరాలు.. తెలంగాణ రాష్ట్రం వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలం సంగినేని పల్లె గ్రామానికి చెందిన మోహన్, సుధాకర్, బాలస్వామిలు సంబంధించిన 600 గొర్రెలు మేపుకునేందుకు పగిడ్యాల మండలానికి వచ్చారు. గొర్రెల మంద ముందు గొర్రెల కాపరి అయిన సుజాత అనే మహిళ వెళుతుండగా గొర్రెలు అన్ని సుజాత చెప్పును తొక్కడంతో సుజాత కింద పడిపోయింది. గొర్రె మండలం ఒకేసారి ఆమెపై తొక్కాయి. ఇది గమనించిన స్థానికులు గొర్రె కాపరులు సుజాతను కాపాడేందుకు గొర్రెల మందను పక్కకు తోలేరు. దీనితో గొర్రెలు బెదిరిపోయి కేసి కాల్వ గట్టుపై నుంచి పంట పొలాల్లోని కాల్వలోకి దూకి ఒకదానిమీద ఒకటి తొక్కిసలాటలోపడి ప్రమాదంతో 200 గొర్రెలు మృతి చెందాయి. ఒకేసారి 200 గొర్రెలు మృతి చెందడంతో గొర్రెల కాపరులు కన్నీరు పెట్టుకున్నారు. 200 గొర్రెలు మృతి చెందడంతో తీవ్ర నష్టం వాటిల్లిదని గొర్రెల కాపరులు ఆవేదన వ్యక్తం చేశారు.

దామగట్ల బాధితులను ఆదుకోవాలి : సిపిఎం



బీటలు బారిన ఇల్లును పరిశీలిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

మండలంలోని దామగట్ల గ్రామంలో నేషనల్ హైవే, సోలార్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం బ్లాస్టింగ్‌లు పేల్చడంతో దాదాపు 70 ఇల్లు బీటలు వారాయనీ వారిని ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు, నాయకులు పి ఫకీర్ సాబ్, టి గోపాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామస్తులతో కలిసి బీటలు వారిన ఇండ్లను వారు శనివారం పరిశీలించి మాట్లాడారు. గ్రామంలో ఎస్సీ, బీసీ, మైనార్టీలకు చెందిన 70 ఇల్లు పగుళ్ల ఇచ్చాయని, దెంతలు ఊడిపోయాయని తెలిపారు. గ్రామంలో పెద్ద ఏసన్న ఇల్లు ఇంటి నెం :4-8 8లో 40 దెంతలు నేల కొరగాయని తెలిపారు. సుబ్రహ్మణ్యం, సురేష్ కుమార్, చంద్రమ్మ, సువార్తమ్మ, ఎర్ర సుధాకర్, అంజన్న, హుస్సేనయ్య, పెద్దమందస్వామి తదితరుల ఇళ్ల నెర్రలిచ్చాయని తెలిపారు. బ్లాస్టింగ్ వల్ల రాత్రి సమయంలో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నేషనల్ హైవే వారు బ్లాస్టింగ్ పేలుస్తున్నారని, వాటి మూలంగా విపరీతమైన దుమ్ము, ధూళికి ప్రజలు అంటురోగాలకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం గ్రామంలో సర్వే చేసి నష్టపోయిన బాధితులకు పరిహారం చెల్లించి, పక్కా గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చిన్న ఏసన్న, యేసురత్నం, రాజన్న, కిరణ్, సురేష్, పెద్ద మునిస్వామి, భాగ్యమ్మ, మార్తమ్మ పాల్గొన్నారు.

వైభవంగా ఉగాది మహోత్సవాలు

- భక్తుల రద్దీతో పోటెత్తిన శ్రీగిరి
- ప్రభోత్సవం, నంది వాహన సేవ, మహా సరస్వతి అలంకారం

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం పుణ్యక్షేత్రంలో ఉగాది మహోత్సవాలు శనివారం మూడో రోజు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ముందుగా యాగశాలలో స్వామివార్లకు చండీశ్వరపూజ, మండపారాధనలు, లోక కళ్యాణం కోసం జపనుష్టాలు, రుద్రహోమం నిర్వహించారు. అలాగే కర్ణాటక, మహారాష్ట్ర ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు వేకువజామునే పాతాళగంగలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామిఅమ్మ వార్ల దర్శనానికి క్యూలైన్లు, కంపార్ట్మెంట్లులో బారులు తీరారు. అనంతరం ఉత్సవాల్లో భాగంగా సాయంత్రం 5.30 నిమిషములకు శ్రీస్వామిఅమ్మ వార్ల ప్రభోత్సవం నిర్వహించారు. ప్రభోత్సవంలో ప్రభకు బంతి, చేమంతి, గులాబీ, కనకాంబరాలతోపాటు 11 రకాల పుష్పాలతో పుష్పాలంకరణ చేశారు.

నంది వాహన సేవ : వాహన సేవలలో భాగంగా సాయంత్రం శ్రీస్వామి అమ్మవార్లకు నంది వాహన సేవ నిర్వహించారు. స్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను నంది వాహనంపై ఆశీనులు చేసి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.

మహా సరస్వతి అలంకారము : శ్రీఅమ్మవారి ఉత్సవమూర్తిని మహా సరస్వతి స్వరూపంలో అలంకరించారు. చతుర్భుజాలు కలిగి ఉండి వీణ



అక్షరమాల పుస్తకాన్ని ధరించిన ఈ దేవిని దర్శిస్తే విద్యా ప్రాప్తితో పాటు అభిష్టాలు సిద్ధిస్తాయని నానుడి. అలాగే గ్రామోత్సవంలో కోలాటం, చెక్కభజన, జానపద పగటి వేషాల ప్రదర్శన, తప్పెటచిందు, కర్ణాటక జాంజ్, కన్నడ జానపద డోలు, నందికోలుసేవ మొదలైన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

అగ్నిగుండ ప్రవేశం : శనివారం రాత్రి 10 గంటలకు శివదీక్ష శిబిరాల వద్ద కన్నడ భక్తులచే అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. వీరాచారుల సంప్రదాయాన్ని అనుసరించి నిర్వహించే అగ్నిగుండానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. కర్ణాటకకు చెందిన వీరశైవ భక్తులు వీరభద్ర ప్రవచనాలను పఠిస్తూ వేషధారణలతో వివిధ వాయిద్యాల నడుమ విన్యాసాలు చేశారు.

అభివృద్ధికి కౌన్సిలర్ కృషి చేయాలి : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు మున్సిపాల్టీ అభివృద్ధికి ప్రతి కౌన్సిలర్ కృషి చేయాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సూచించారు. మున్సిపాల్టీ సర్వసభ్య సమావేశం ఇప్పటికే పలుమార్లు వాయిదా పడ్డ నేపథ్యంలో శనివారం ఎట్టకేలకు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఆసియా అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. సమావేశంలో దాదాపు 21 అజెండాలు ప్రవేశపెట్టగా 20 అజెండాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కౌన్సిలర్ మున్సిపాల్టీ చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మున్సిపాల్టీ అభివృద్ధి కోసం సమావేశంలో తీర్మానాలను ఆమోదించి వాటిని పై అధికారులను నివేదిస్తేనే ఆత్మకూరు అభివృద్ధి కోసం నిధులు మంజూరు అవుతాయన్నారు. ఆత్మకూరు మున్సిపాల్టీలో 23 మంది వైసిపి కౌన్సిలర్లు ఉన్నప్పటికీ సమావేశానికి హాజరు కాకపోవడం పట్ల ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి పాలనలో ఆత్మకూరు మున్సిపాల్టీ సొంత కార్యాలయం నిర్మాణానికి స్థలం, నిధులు మంజూరు చేస్తే ఐదేళ్లలో కనీసం మున్సిపల్ ఆఫీస్ కట్టుకోలేకపోయారని విమర్శించారు. వైసీపీ కౌన్సిల్ సభ్యులు.. సమావేశాలకు హాజరుకాకుండా చైర్మన్ పీఠంపై పదవి కాంక్షతో విహారయత్రాలు చేస్తున్నారని అన్నారు. విద్యావంతురాలైన చైర్మన్ డాక్టర్ ఆసియాను పదవి నుండి దించేందుకు పలువురు కౌన్సిలర్లు చేస్తున్న ప్రయత్నాన్ని తాను అడ్డుకుంటానని ఆయన స్పష్టం చేశారు. మున్సిపాలిటీకి రూ.3కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేసిన ఘనత తమదని వెల్లడించారు. మరో రూ.2కోట్ల విడుదలకు మున్సిపల్ మంత్రి అంగీకార తెలిపారన్నారు. సమావేశంలో కమిషనర్ రమేష్ బాబు, కౌన్సిలర్లు విజయ్ చౌదరి, ప్రకాష్ రావు, గౌస్ లాజం, బోయ లక్ష్మీదేవి, కో-ఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్, తిరుపతయ్య పాల్గొన్నారు.

ఘనంగా టిడిపి 43వ ఆవిర్భావ వేడుకలు

ప్రజాశక్తి - ఆత్మకూర్

తెలుగు దేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కీర్తిశేషులు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళ్లర్పించి పార్టీ జెండాను ఎగురవేసి మాట్లాడారు. కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం మాజీ చైర్మన్ వంగాల శివరాం రెడ్డి, కంచర్ల గోవిందరెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కరీముల్లా, టిడిపి పట్టణ అధ్యక్షుడు జట్టి వేణుగోపాల్, మండల అధ్యక్షుడు శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.


నందికొట్కూరు టౌన్ : టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని అల్లూరు గ్రామంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, సర్పంచి చిన్న నాగలక్ష్మయ్య, మాండ్ర లింగారెడ్డి, కురువ వెంకటేశ్వర్లు, సున్నంపల్లి శ్రీనివాసులు, తిమ్మారెడ్డి, అలాగే పట్టణంలోని పలు ప్రాంతాలలో జెండాను ఆవిష్కరించారు. **డోన్ :** అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అద్భుతమైన విజయంతో ఎవరూ చెరపలేని రికార్డును సృష్టించినట్లు ఏపీ సీడ్స్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి పేర్కొన్నారు. టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డోన్ పట్టణం ఎంఎస్ఆర్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాఘవేంద్ర, అలా మల్లికార్జున రెడ్డి, శ్రీనివాసులు, సుబ్బయ్య పాల్గొన్నారు. **కొత్తపల్లి :** మండలంలోని పలు గ్రామాల్లో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. పలు గ్రామాల్లో జెండా ఆవిష్కరణ చేసి ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ చేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ నారపురెడ్డి, మాజీ కన్వీనర్ జడ్డు వెంకటరెడ్డి, టిడిపి మండల నాయకులు బుచ్చిరెడ్డి, శివారెడ్డి, రామచంద్రారెడ్డి, చిన్న పుల్లారెడ్డి, నాగ శేషన్న యాదవ్, శివారెడ్డి, వెంకటేశ్వర్లు యాదవ్, సుధాకర్ చంద్రారెడ్డి, హరికృష్ణ, లింగన్న, ప్రశాంత్ కుమార్ రెడ్డి, స్వామిగౌడ్, మోహన్ యాదవ్, నాగేశ్వరరావు యాదవ్, మల్లారెడ్డి, జిఎండి రఫీ, నారాయణ పాల్గొన్నారు.

పగిడ్యాల : మండలంలోని అయా గ్రామాల్లో 43వ టిడిపి ఆవిర్భవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. లక్ష్మాపురం గ్రామంలో టిడిపి నాయకులు మద్దిలేటి గౌడ్, షమీన్(సిఎం), కుమ్మరి గోవిందు ఆధ్వర్యంలో టిడిపి జెండాను ఎగరవేసి సంబరాలు చేశారు. పగిడ్యాల గ్రామంలో టిడిపి నాయకులు వాసు రెడ్డి, దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్‌లో బాణసంచా పేల్చి టిడిపి జెండా ఎగరేసి సంబరాలు చేసుకున్నారు. ప్రాతకోట గ్రామంలో మండల కన్వీనర్ పలుచమని మహేశ్వర్ రెడ్డి, సర్పంచి పిట్టల శేషమ్మ ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో టిడిపి జెండా రెపరెపలాడింది. శ్రీశైలం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు బొల్లవరం మల్లేశ్వర్ రెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కె. చిన్న లింగా రెడ్డి, టిడిపి మండల ఇన్‌ఛార్జ్ నందిపాటి నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ చిట్టంబట్ల భరద్వాజ శర్మ, కొండమాల చలమయ్య, బి-కోడూరు గ్రామంలో జెండా ఆవిష్కరించారు. ఏ-కోడూరులో వడ్డు మధుసూదన్ రెడ్డి టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఎర్రగుంట గ్రామంలో జగన్మోహన్ రెడ్డి, రఘు స్వామి రెడ్డి, సిద్దయ్య టిడిపి జెండాను ఆవిష్కరించారు. **మిడుతూరు :** మండలంలోని 19 పల్లె ప్రాంతాల్లో పశువు పచ్చని తెలుగుదేశం జెండా రెపరెపలాడింది. టిడిపి మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి మండల కేంద్రంలో టిడిపి ఆవిర్భా దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఎగరవేసి మిఠాయిలు పంచుకున్నారు. ఆయన మాట్లాడుతూ టిడిపి ఆవిర్భవించినప్పటి నుంచి పేద బడుగు బలహీన వర్గాల కోసం చట్టాలు తెచ్చి అహర్నిశలు కృషి చేసిందన్నారు. **బేతంచెర్ల :** మండల కేంద్రంలోని రెహమాన్‌పురం, సిమెంట్ నగర్, ఆర్ఎస్ రంగాపురం తదితర గ్రామాల్లో టిడిపి ఆవిర్భావ దినోత్సవం అట్టహాసంగా జరిగింది. ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య, అంబాపురం సర్పంచి శ్రీనివాస యాదవ్, మాజీ జడ్పిటిసి ప్రసన్న లక్ష్మి, కెవి సుబ్బారెడ్డి, జాకిర్ల బేగ్, ఇద్రుస్ బాష, అంజాద్ బాష, రామకృష్ణ, నాగరాజు, రమేష్, సిమెంటు నగర్ రాముడు, వాసు, డాక్టర్ మస్తాన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల బొమ్మలసత్రంలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయ ఆవరణంలో మాజీ కౌన్సిలర్ నరహరి విశ్వనాధ్ రెడ్డి టిడిపి జెండా ఎగురవేసి, ఎన్‌టిఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. టిడిపి నాయకులు అజయ్, సూరి, శ్రీలక్ష్మి, గణపం పుల్లారెడ్డి, నెరవాడ సర్పంచి శివారెడ్డి, పోలూరు నాగేశ్వరరెడ్డి, కోడూరు సంజీవరెడ్డి, పాణ్యం పుల్లారెడ్డి, గోరుకల్లు ఎరుకలయ్య, బిఎస్ఎన్ఎల్ సలహా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కోవెలకుంట్ల : టిడిపి కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణా రెడ్డి పార్టీ జెండాను ఎగురవేసి, ఎన్‌టి రామారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అలాగే జొలద రాశిలో గోవర్ధన్ రెడ్డి ఆధ్వ ర్యంలో, రేవ నూరులో సుబ్బారెడ్డి, సుబ్బ రాయుడు, హుసేని, వల్లం పాడులో జగదీశ్వర్ రెడ్డి, నారాయణ రెడ్డి, లింగాలలో నాయుడు తదితరులు టిడిపి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. **సంజామల** మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో టిడిపి కార్యాలయం దగ్గర ఆవిర్భావ దినోత్సవాన్ని నాయకులు ఘనంగా నిర్వహించారు. **కొలిమిగుండ్ల :** పెట్టి కోట గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులు మూలే రామేశ్వర్ రెడ్డి టిడిపి జెండాను ఆవిష్కరించారు. మండల తెలుగు యువత అధ్యక్షుడు గొంగటి హుసేన్ రెడ్డి కనకాద్రిపల్లి గ్రామంలో నియోజకవర్గ కో కన్వీనర్ శ్రీ విఆర్ లక్ష్మిరెడ్డి అధ్యక్షతన జెండా ఆవిష్కరించారు. సర్పంచ్ శివశంకర్, ఉప సర్పంచ్ రామలక్ష్మన్న, ఎంపీటీసీ పెద్దన్న, తలారీ పెద్ద ఓబులేసు, కమ్మవారి పల్లి టిడిపి నాయకులు కత్తి రామదాసు, వెంకటేశ్వరరావు, అంకిరెడ్డి పల్లి గ్రామంలో నంద్యాల రామేశ్వర్ రెడ్డి, నంద్యాల నారాయణ రెడ్డి, పల్లె వెంకటేశ్వర్ రెడ్డి, వెన్నపూస రామచంద్ర రెడ్డి, బి రవి ప్రకాష్ రెడ్డి జెండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో కోటపాడు శివరామిరెడ్డి, లోకనాథ్ రెడ్డి, టైలర్ రాము, గ్షలి నాగేశ్వర్ రెడ్డి, నారాయణరెడ్డి, టైర్ల శివారెడ్డి, సత్యం రెడ్డి పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ : టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలుగు గంగ ప్రధాన కాలువ మన ప్రాంతంలో వెళ్లడం వల్లే ఆళ్లగడ్డ నియోజకవర్గం రైతులు ఆనందంగా ఉన్నారన్నారు.



కోవెలకుంటలో..



పగిడ్యాల : జెండాను ఎగరవేస్తున్న టిడిపి నాయకులు



ఆళ్లగడ్డ : ఎన్‌టిఆర్ చిత్ర పటానికి నివాళ్లర్పిస్తున్నఎమ్మెల్యే



కొలిమిగుండ్ల మండలం పెట్నికోటలో..

మున్సిపల్ కౌన్సిలర్లు వాకౌట్..!

- అర్థాంతరంగా ఆగిన కౌన్సిల్
- అధికార దుర్వినియోగం అంటున్న ఛైర్మన్ శాంత

ప్రజాశక్తి - ఆదోని

ప్రజా సమస్యల పరిష్కార వేదికైన కౌన్సిల్ ప్రాధాన్యత కోల్పోతోంది. ఆదోని మున్సిపాలిటీలో కౌన్సిలర్లు వర్సెస్ ఛైర్మన్ అన్న రీతిలో నిర్వాకం సాగుతోంది. మున్సిపల్ ఛైర్మన్ శాంత అధ్యక్షతన శనివారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మొదలైంది. ముందుగా ఇటీవల చనిపోయిన కౌన్సిలర్ రామలక్ష్మమ్మ మృతి పట్ల మౌనం పాటించి నివాళులర్పించారు. కౌన్సిల్ ప్రారంభ దిశగా మున్సిపల్ ఆర్ఐ చంద్రమోహన్ అజెండా చదవడం ప్రారంభించారు. అంతలోనే వైసిపి కౌన్సిలర్ సందీప్ రెడ్డి అజెండాలోని ఐదు అంశాలను 34 మంది వైసిపి కౌన్సిలర్లు ఆమోదం తెలుపుతున్నారని ప్రకటించారు. తీర్మానం పూర్తి కాగానే వైసిపి కౌన్సిలర్లు అందరూ కౌన్సిల్ నుంచి వాకౌట్ చేశారు. ప్రజా సమస్యలు చర్చించాల్సింది పోయి ఇలా అర్ధాంతరంగా వాకౌట్ చేయడం ఏమిటని కౌన్సిలర్ లలితమ్మ అభ్యంతరం తెలిపారు. అధికారం శాశ్వతం కాదని, వైసిపి కౌన్సిలర్లు వ్యవహరిస్తున్న తీరు దురదృష్టకరమని ఆందోళన వ్యక్తం చేశారు.

అధికారులపై టిడిపి కౌన్సిలర్ ఫైర్ : గత నాలుగేళ్ల వైసిపి పాలనలో 1వ వార్డులో అభివృద్ధి జరగలేదని, టిడిపి అధికారంలో ఉన్నా ఎందుకు తమ వార్డు పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని కౌన్సిలర్ పార్వతి మున్సిపల్ ఇంజినీర్ ఇంతియాజ్‌పై ఫైర్ అయ్యారు. వార్డులో సిమెంట్ రోడ్లు, డ్రెయినేజీ పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకొస్తున్నా ఎందుకు సహకరించడం లేదంటూ నిలదీశారు. రెండు రోజుల్లో పూర్తి చేయిస్తామని కమిషనర్ కృష్ణ సమాధానం చెప్పారు. ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎదుట రాజీనామా సమర్పించి నిరసన చేస్తామని హెచ్చరించారు.


అధికారులను నిలదీస్తున్న 1వ వార్డు కౌన్సిలర్ పార్వతి

కౌన్సిల్‌ను అవమానించడం తగదు : ప్రజా సమస్యలు చర్చించాల్సిన కౌన్సిల్‌లో వైసిపి కౌన్సిలర్లు వాకౌట్ చేయడం కౌన్సిల్‌ను అవమానపరచడమే అవుతుందని ఛైర్మన్ శాంత వాపోయారు. వారికి లాభం చేకూర్చే అంశాలను మాత్రమే అనుకూలంగా తీర్మానం చేసి మిగతా అంశాలను నిర్లక్ష్యం చేసి గాలికి వదిలేయడం సమంజసం కాదన్నారు. ఎన్నో సమస్యలు చర్చించాల్సి ఉందని, అలాంటిది అరగంటలోనే కౌన్సిల్‌ను వాకౌట్ చేసి నిరంకుశంగా వ్యవహరించారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, వారికి గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని పేర్కొన్నారు. అవిశ్వాస తీర్మానం ఏప్రిల్ 16న ఉంటుందని కలెక్టర్ ద్వారా తనకు నోటీసు వచ్చిందని తెలిపారు. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే వరకు దీక్షలోనే కొనసాగుతామన్నారు. పదవిలో ఉన్నా లేకున్నా ఆత్మ స్థైరంతోనే ఉంటామని, ఆందోళన చెందే ప్రసక్తే లేదని తెలిపారు. తనను పదవి నుంచి దింపగానే మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. పనులు జరగకుండానే బిల్లులు చేసుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి విమర్శించడం అర్ధరాహిత్యమని విమర్శించారు. వైసిపి కౌన్సిలర్లు ఆమోదం తెలిపితేనే బిల్లులు అవుతాయన్న ఇంగిత జ్ఞానం లేకపోవడం సిగ్గుచేటన్నారు. అవిశ్వాసం వీగినా, నెగ్గినా తాను ఎలాంటి తప్పిదాలూ చేయమని, ప్రజాస్వామ్యబద్ధంగానే ఎదుర్కొంటామని చెప్పారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రంజిత్, వైస్ ఛైర్మన్ నరసింహులు, కౌన్సిలర్లు లోకేశ్వరి, భారతి, చలపతి, అశోక్, రాజేశ్వర్ రెడ్డి, కీర్తన, బాలాజీ, రఘునాథ్ రెడ్డి, ఉస్మాన్, ఇంతియాజ్, ఫయాజ్, చిన్న, పద్మవతమ్మ, లక్ష్మీదేవి ఉన్నారు.



మాట్లాడుతున్న ఛైర్మన్

ఏప్రిల్ చివరి వరకు సాగునీరందించాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు

ప్రజాశక్తి - కౌతాళం

తుంగభద్ర దిగువ కాలువ కింద సాగు చేసిన పంటలకు ఏప్రిల్ 30 వరకు సాగునీరందించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు, ఉపాధ్యక్షులు మల్లయ్య డిమాండ్ చేశారు. శనివారం ఎల్ఎల్‌సి కింద సాగు చేసిన పంటలు, ఎల్ఎల్‌సిలో నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పంటలు చేతికొచ్చే దశలో ఎల్ఎల్‌సిలో నీటిమట్టం తగ్గిపోవడం రైతులకు ఆందోళన కలిగిస్తోందన్నారు. వరి, మొక్కజొన్న, జొన్న, సజ్జలు తదితర పంటలు రైతులు సాగు చేశారని, పై భాగంలో అధికారులు సాగునీరు అమ్ముకుంటున్నారని, ఆంధ్ర వాటా కింద రావాల్సిన 650 క్యూసెక్కుల రావడం లేదని తెలిపారు. 250 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోందని, రైతులకు సాగునీరందక పంటలు ఎండిపోతున్నాయని చెప్పారు. ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యంతో ఎల్ఎల్‌సిలో నీటి ప్రవాహం తగ్గి, రైతులకు సాగునీరు అందడం లేదన్నారు. ఆంధ్ర సరిహద్దులో 650 క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉండేలా చూడాలని, సాగునీరందించి పంటలు ఎండిపోకుండా కాపాడాలని కోరారు. రహిమాన్, గాది, బాష, ఈరన్న, శంకర్, మాబాష, మహేష్, ఇస్మాయిల్, చిన్న పీర్ సాబ్ పాల్గొన్నారు.


నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న నాయకులు


మాట్లాడుతున్న నాయకులు

సమస్యల పరిష్కారానికి ఐక్యం కావాలి

- హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ

ప్రజాశక్తి - ఆదోని

సివిల్ సప్లయి హమాలీలు కొత్త కూలి రేట్లు పోరాడి సాధించుకున్నారని, సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించాలని సివిల్ సప్లయి హమాలీ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ కోరారు. శనివారం సివిల్ సప్లయి గోడౌన్‌లో సిఐటియు పట్టణ కార్యదర్శి గోపాల్ అధ్యక్షతన హమాలీలతో సమావేశం నిర్వహించారు. కృష్ణ, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పి.ఈరన్న, సిఐటియు పట్టణ అధ్యక్షులు తిప్పన్న, యూనియన్ జిల్లా కోశాధికారి రాజశేఖర్ మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇవ్వడం, పోరాటాలు చేసి గత అగ్రిమెంటుపై కూలిరేట్లను పెంచుకున్నట్లు తెలిపారు. మేస్త్రీలు నారాయణ, మల్లికార్జున, హమాలీలు రామాంజి, వీరాంజి, బాబన్న, వీరేష్ పాల్గొన్నారు.

ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు


చలివేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీవీ


- ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. శనివారం చలివేంద్రం, చలువ పందిళ్లను ఎమ్మెల్యే బీవీ, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడారు. ప్రజలకు మేలు చేసే కార్యక్రమాల్లో భాగంగా మాచాని సోమప్ప సర్కిల్, అన్న క్యాంటీన్ దగ్గర, కూరగాయల మార్కెట్ దగ్గర, శివ సర్కిల్ వంటి ప్రధాన కూడళ్లలో చలి వేంద్రం, చలువ పందిళ్లు ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే ఎమ్మిగనూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు న్యాయవాది రషీద్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు బార్ అసోసియేషన్ ఆవరణంలో చలివేంద్రం ప్రారంభించారు. కోర్టుకు వచ్చే కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. **గోనెగండ్ల** మేజర్ పంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని సర్పంచి హైమావతి, పంచాయతీ కార్యదర్శి సతీష్ ప్రారంభించారు. టిడిపి నాయకులు నజీర్ సాహెబ్, ఎన్‌వి.రామాంజనేయులు, బేతాళ బడేసా, శ్రీధర్ నాయుడు, తిరుపతయ్య నాయుడు, రంగస్వామి నాయుడు, పూజారి చంద్ర, అడ్వకేట్ వెంకటేష్, రమేష్ నాయుడు, మదీన, గౌవుండా రహమతుల్లా, ఐరన్‌బండ బాష, కైరవాడి పెద్దయ్య, ఫక్రుద్దీన్, నూర్ అహ్మద్ పాల్గొన్నారు.


బార్ అసోసియేషన్ ఆవరణలో


గోనెగండ్లలో ప్రారంభిస్తున్న సర్పంచి, టిడిపి నాయకులు



వివిధ పండగల వేషధారణతో విద్యార్థులు

'ప్రతిభ'లో మూడు పండగలు..!

ప్రజాశక్తి - కౌతాళం

స్థానిక ప్రతిభ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ముందుగానే మూడు పండగలు నిర్వహించారు. శనివారం మదీనా ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఉగాది, రంజాన్, ఈస్టార్ పండగలను విద్యార్థులతో చేపట్టారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సయ్యద్ దూద్ బాష మాట్లాడారు. దేశంలో విభిన్న జాతులు, మతాలు, వారు చేసే పండగలు, సంస్కృతి, సంప్రదాయాలను ఉట్టి పడేలా చేస్తాయని తెలిపారు. ఉగాది, రంజాన్, ఈస్టర్ పండగలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులతో వేషధారణ వేసి పండగల గురించి వివరించినట్లు చెప్పారు. సెక్రటరీ మైనుద్దీన్, ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరి పాల్గొన్నారు.

'ఖోఖో'లో కాంస్య పతకం

ప్రజాశక్తి - ఆలూరు



ఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఖోఖో క్రీడా పోటీల్లో ఆంధ్రప్రదేశ్ టీమ్ సభ్యుడుగా పెద్దహోతూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఎ.చెన్న బసప్ప కాంస్య పతకం సాధించడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు. శనివారం ప్రధానోపాధ్యాయులు ఆర్‌కె.బాలేందు, ధరరావు, ఉపాధ్యాయులు చెన్నబసప్పకు శాలువా, పూలమాల వేసి సన్మానించారు. యుటిఎఫ్ మండల కమిటీ నాయకులు ఖాసీం, రూపలత, బసవరాజు, కమిటీ సభ్యులు అభినందించారు.

ముగిసిన పంచాయతీ వేలం పాటలు

- తగ్గిన ఆదాయం

ప్రజాశక్తి - దేవనకొండ

దేవనకొండ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం పంచాయతీ కార్యదర్శి రఫీ ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. పంచాయతీ పరిధిలోని బండ్లమెట్టను రాజు రూ.2.30 లక్షలు, వారపు సంతను చాకలి హనుమంతు రూ.1.30 లక్షలకు, కమేలాను రూ.15 వేలకు సూర్యనారాయణ దక్కించుకున్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఆదాయం తగ్గిందని పంచాయతీ కార్యదర్శి రఫీ తెలిపారు. పంచాయతీ సిబ్బంది ఇనయతుల్లా, మహేష్ పాల్గొన్నారు.


వేలంపాట నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి రఫీ

మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి

- మార్కెట్ యార్డు సెలక్షన్ గ్రేడ్ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

రాష్ట్రంలోనే మార్కెట్ యార్డు అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. తన ఉద్యోగ ప్రస్థానమంతా రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేశారు. ముక్కు సూటితనం వల్ల 35 ఏళ్లలో 22 మార్కెట్ యార్డులు మారారు. ఆయనే ఆదోని మార్కెట్ యార్డు సెలక్షన్ గ్రేడ్ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి. ఈనెల 31న రామ్మోహన్‌రెడ్డి విరమణ చేస్తున్న సందర్భంగా ప్రజాశక్తి ప్రత్యేక కథనం...



వ్యవసాయ కుటుంబం నుంచి

కడప జిల్లా వల్లూరు మండలం నల్లపురెడ్డి గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి, గంగమ్మల కుమారుడు రామ్మోహన్ రెడ్డి. మొత్తం ఆరుగురు సంతానం కాగా రామ్మోహన్ రెడ్డి అందరికన్నా చిన్నవారు. వ్యవసాయ నేపథ్య కుటుంబం కావడంతో రైతు కష్టాలను చిన్నప్పటి నుంచి చూస్తూ పెరిగారు. ఆయన ఆశించినట్లుగానే రైతులకు సేవ చేసి మార్కెట్ యార్డు సూపర్‌వైజర్‌గా ఉద్యోగం సంపాదించారు. 1987లో జమ్మలమడుగు మార్కెట్ యార్డులో సూపర్‌వైజర్‌గా ఉద్యోగ ప్రస్తావన ప్రారంభించారు.

మార్కెట్ యార్డు అభివృద్ధికి ఎనలేని కృషి

రాష్ట్రంలోనే అతిపెద్ద మార్కెట్ యార్డు మదనపల్లి, అనంతపురం, గుంటూరు మిర్చి యార్డు తదితర మార్కెట్ యార్డులలో పనిచేశారు. గుంటూరు మిర్చి యార్డులో మొట్టమొదటిసారి ఈ-టెండర్ విధానాన్ని ప్రవేశపెట్టి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతపురం మార్కెట్ యార్డులో అక్రమ వ్యాపారాల లావాదేవీలను అరికట్టి క్రమబద్ధీకరించారు. రైతుల పంటలను కాపాడేందుకు కవర్ షెడ్యూల్ ఏర్పాటు చేశారు. పండ్ల అమ్మకాల్లో వ్యాపారులు తీస్తున్న తరుగును నివారించి రైతులకు మేలు చేశారు. మదనపల్లి టమోటా మార్కెట్‌లో అనధికార లావాదేవీలను అరికట్టారు. ఆదోని మార్కెట్ యార్డులో మొట్టమొదటిసారిగా ఎలక్ట్రికల్ కాటా మిషన్ తీసుకొచ్చి తూకాల్లో మోసాలకు అడ్డుకట్ట వేశారు. వ్యాపారుల నుంచి వ్యతిరేకత వచ్చినప్పటికీ ముందుకు సాగారు. పత్తి ప్రాసెసింగ్ బేళ్లను కత్తిరించికుండా అడ్డుకట్ట వేశారు. పదేళ్ల నుంచి పేరుకుపోయిన రూ.4 కోట్ల మార్కెట్ ఫీజుల్లో రూ.2.30 కోట్లను రికవరీ చేశారు. ఈ ఏడాది మార్కెట్ యార్డు ఆదాయం రూ.17.10 కోట్లు లక్ష్యం కాగా, రూ.18 కోట్లకు పైగా రాబట్టారు. గతంలో కూడా మార్కెట్ యార్డుకు లక్ష్యానికి ఆదాయం సమకూర్చారు.



స్మార్ట్ మీటర్లు వద్దు : సిపిఎం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

స్మార్ట్ మీటర్లు వద్దని, రాష్ట్రంలో ప్రజలపై భారం మోపిన ట్రూ అప్ చార్జీలను రద్దు చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పి.గోవిందు, నాయకులు రాముడు, సురేష్, లక్ష్మీ నరసయ్య, కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. విద్యుత్ అసిస్టెంట్ ఇంజినీర్‌కు వినతిపత్రం అందజేశారు. సుభాన్, నగేష్, రాఘవేంద్ర, రాజు, కాలప్ప, నామాల రాముడు, తిమ్మయ్య, ఛాయా శ్రీనివాసులు, రవి పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల జారీలో కమిషనర్ నిర్లక్ష్యం

- సబ్ కలెక్టర్‌కు ఎస్ఎఫ్ఐ ఫిర్యాదు

ప్రజాశక్తి - ఆదోని

ఈడబ్ల్యుఎస్ సర్టిఫికెట్ల జారీలో మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు తెలిపారు. శనివారం సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు ఫిర్యాదు చేశారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికీ సర్టిఫికెట్ ఇవ్వాలని, లేకపోతే ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు శశిధర్, సంజయ్, భరత్ కుమార్, వీరేష్, మహేష్ పాల్గొన్నారు.

జామియా మసీద్ కమిటీ ప్రెసిడెంట్‌గా షబ్బీర్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు



ఎమ్మిగనూరు జామియా మసీదు కమిటీ నూతన ప్రెసిడెంట్‌గా కొండమీద షబ్బీర్‌ను ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వరరెడ్డి శనివారం ఎంపిక చేశారు. అలాగే వైస్ ప్రెసిడెంట్‌గా తురేగల్ లియకత్ అలీ, గట్టు మహ్మద్ రఫీక్, సెక్రటరీగా హుస్సేన్ సాహెబ్, కొండపురి కదీమ్, జాయింట్ సెక్రటరీగా గద్వాల మహ్మద్ సలీమ్, ట్రెజరర్‌గా సయ్యద్ అల్లావుద్దీన్, సభ్యులుగా ముల్లా బందే నవాజ్, కటికె నాగూర్ బాషా, మోషిన్, ఫకీర్ సాహెబ్, ఖాతీఫ్ అబ్దుల్లా, హఫీజ్ సాహెబ్, కెఎమ్‌డి.చాంద్ బాషా, అబ్దుల్లా, రంజాన్, లాలు సాహెబ్, రామకొండ అలీ, ఇక్బాల్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు.

న్యాయం చేయాలి

- రోడ్డుపై మృతదేహంతో ధర్నా

ప్రజాశక్తి - దేవనకొండ

తమకు న్యాయం చేయాలని బాధితులు, గ్రామస్తులు డిమాండ్ చేశారు. మృతదేహంతో రోడ్డుపై ధర్నా చేపట్టారు. మండలంలోని తెర్నేకల్ గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన గ్రామసభ టెంటు తొలగించడంలో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై గిరి పోగు ప్రతాప్ (30) మృతి చెందారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని శనివారం మృతుని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మృతదేహంతో రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. ధర్నాలో పాల్గొన్న సర్పంచి అరుణ్ కుమార్, ఎంపిపి లక్ష్మీదేవి భర్త లుమాంబ మాట్లాడుతూ... ప్రభుత్వాస్పత్రి నిర్మాణ స్థలం కేటాయింపుపై కూటమి నాయకులు, అధికారుల ఒత్తిళ్లకు తలొగ్గి పంచాయతీ కార్యదర్శి రాముడు పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామసభ నిర్వహించకుండా బస్టాండ్ సమీపంలో నిర్వహించడం నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమని తెలిపారు. అధికారుల తప్పిదంతోనే ప్రమాదం సంభవించిందని చెప్పారు. రాత్రి నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ధర్నా చేపట్టారు. అనంతరం మృతదేహాన్ని పత్తికొండ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులు మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.



మృతదేహంతో ధర్నా నిర్వహిస్తున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు

ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం


ప్రజాశక్తి - మంత్రాలయం

టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఒకే పార్టీలో ఇరుగ్రూపుల నాయకులు వేర్వేరుగా పార్టీ జెండాలను ఆవిష్కరించారు. శనివారం స్థానిక రాఘవేంద్ర సర్కిల్‌లో టిడిపి ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి, జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి గ్రూపు టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి ఆధ్వర్యంలో కీర్తిశేషులు ఎన్‌టి.రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిఐ రామాంజులు, ఎస్ఐ శివాంజల్ ఆధ్వర్యంలో భద్రత కల్పించారు. తిక్కారెడ్డి గ్రూపు క్లస్టర్ ఇన్‌ఛార్జీ ఎల్లారెడ్డి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మాధవరం అమర్‌నాథ్ రెడ్డి, తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, మైనార్టీ జిల్లా కార్యదర్శి వగరూరు అబ్దుల్, చెట్నిహల్లి తిక్కస్వామి గౌడ్, యూనిట్ ఇన్‌ఛార్జీ వట్టెప్ప గారి చిన్న సుంకప్ప, నరసింహులు, గణేకంటి సున్నం రఘు, గణేకంటి సున్నం రామకృష్ణ, విద్యాకమిటీ ఛైర్మన్ గణూకంటి సున్నం గురురాజ, ఈరన్న, హండే అనుమంతు, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి యోబు, చెట్నిహల్లి రవి, మాలపల్లి గువ్వల భీమన్న ఆచారి, సూగూరు మాజీ సర్పంచి ఈరన్న, సుజ్ఞానం, నవకోటి నారాయణ, రాఘవేంద్ర రెడ్డి గ్రూపు టిడిపి పట్టణ ఇన్‌ఛార్జీ బి.వరదరాజులు, నాయకులు అశోక్ రెడ్డి, ఎంపిటిసి ఎంబి.వెంకటేష్, డిసి.తిమ్మప్ప, మేకల నరసింహ, మాజీ జడ్‌పిటిసి లక్ష్మయ్య, మాలపల్లి మాజీ సర్పంచి చావిడి వెంకటేష్, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, నరసింహ ఆచారి, పవన్ కుమార్, విద్యాకమిటీ ఛైర్మన్ మద్రి నరసింహ, రాఘవేంద్ర పాల్గొన్నారు. **హాలహర్విలో** టిడిపి ఇన్‌ఛార్జీ వీరభద్ర గౌడ్, మండల కన్వీనర్ సుధాకర్, క్లస్టర్ ఇన్‌ఛార్జీ పాల్ రెడ్డి ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం చింతకుంట, సిరిగాపురం గ్రామంలో వీరభద్ర గౌడ్ జెండాను ఆవిష్కరించారు. బిలేహాల్ సర్పంచి ఉల్లిగప్ప టిడిపిలో చేరారు. హాలహర్వి సర్పంచి మల్లికార్జున, మాజీ ఎంపిటిసి ఉమాకాంత్ స్వామి పాల్గొన్నారు. **ఆదోని** మండలంలోని మండిగిరిలో జెండాను ఆవిష్కరించి, ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరాములు, మాజీ ఎంపిపి మురళీ, మాజీ కౌన్సిలర్ మారుతి, కపటి మాధవ్, బాబురావు, పరమేష్, ఆటో రెడ్డి, రవి, బల్దురు బజారప్ప, సంతేకుడ్లూరు రాఘప్ప, రాఘవరెడ్డి, సోమన్న, గనేకల్ నాయకులు మల్లయ్య, ఎల్లప్ప, బంగారు బాబు, సుంకన్న, సవరప్ప, తిమ్మప్ప, బైచిగేరి నాయకులు ఓంకార్, వీరాసింగ్, ఖాసీం, బాలు, మాంత్రికి నాయకులు వెంకటేష్, మునిస్వామి, పట్టణ నాయకులు చిరంజీవి, పెద్ద చిట్టి, నాగేంద్ర, వీరేష్, భరత్ కుమార్, లక్ష్మీనారాయణ, నాగరాజు, నాగనాథనహల్లి రవి, జగదీష్, వర్మ, కుప్పగల్లు నాయకులు హనుమంతు, ఆంజనేయులు, భోజప్ప, పెద్ద తుంబలం నాయకులు శ్రీనివాస్, నరసప్ప, పెసల బండ స్వామి, పురుషోత్తం ఉన్నారు. అలాగే పట్టణంలోని ఆర్ట్స్ కళాశాల రోడ్డులో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు కార్యాలయంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించి, జెండాను ఆవిష్కరించారు. నాయకులు సాయిబాబు, రామస్వామి, లక్ష్మీనారాయణ, తిమ్మప్ప, రామకృష్ణ, కృష్ణారెడ్డి, సాధికా బేగం, కిష్టప్ప, వీరేష్, విరుపాపురం స్వామినాథ, సైదుల్, మదిరే వీరేష్, కలుపోతుల రంగన్న, జయరాం ఉన్నారు. అలాగే టిడిపి సీనియర్ నాయకులు, వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ సూరం భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, జెండాను ఆవిష్కరించారు. టిడిపి నాయకులు సౌదీ రావుఫ్, సాంబగల్ ఫక్రుద్దీన్, మాజీ కౌన్సిలర్ రామచంద్ర, సోమశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, బుద్ధారెడ్డి, గోపాల్ రెడ్డి, ఎన్‌బికె నాగరాజ్, మద్దికెర రామకృష్ణ, మల్లేశ్వరప్ప, శ్రీనివాసులు, నారాయణపురం షాషావలీ, చుక్క గోవిందరాజులు, పకీరప్ప, మదిరే మాజీ సర్పంచి గోవిందు, తిక్కన్న, నాగరాజు, మదిరే శ్రీనివాస్, బడే సాబ్, పరమేష్ ఉన్నారు. **ఆలూరు**లోని వైకుంఠం శివప్రసాద్, వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో తన స్వగృహంలో టిడిపి జెండాను ఎగురవేసి కేక్ కట్ చేశారు. కృష్ణ యాదవ్, ఎల్లార్తి దర్గన్న, మొలగవల్లి శీనప్ప పాల్గొన్నారు. **చిప్పగిరి**లోని బస్టాండ్ దగ్గర వద్ద మాజీ జడ్‌పిటిసి మీనాక్షి నాయుడు, టిడిపి మండల కన్వీనర్ లాయర్ షేక్షావలీ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. కేకు కట్ చేసి, అనంతరం మిఠాయిలు పంచుకున్నారు. ఎంపిటిసి ఎల్లంకి రజని, టిడిపి నాయకులు, మాజీ వైస్ ఎంపిపి వెంకటేశులు, సాగునీటి సంఘం అధ్యక్షులు ధనుంజయ, సన్నప్ప, సురేష్, భాస్కర్, కొండ గోవిందు, మిరపకాయల చంద్ర, శ్రీనివాసులు, పోతురాజు రాముడు, జనార్ధన స్వామి, నరసింహులు, పులికొండ, బోగేష్, అంజి, అమ్రేష్, సుంకన్న, రామాంజనేయులు పాల్గొన్నారు. అలాగే బెల్డోన గ్రామంలో సర్పంచి కరివేముల సావిత్రి, టిడిపి నాయకులు గోవిందు, కుందనగుర్తి గ్రామంలో సర్పంచి కొండ పురుషోత్తం ఆధ్వర్యంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. **కౌతాళం**లో టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు పోటాపోటీగా సాగాయి. టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కా రెడ్డి గ్రూపు ఒకచోట, మంత్రాలయం ఇన్‌ఛార్జీ రాఘవేంద్ర రెడ్డి గ్రూపు మరోచోట వేడుకలు నిర్వహించారు. కార్యకర్తలు అయోమయానికి గురికావాల్సి వచ్చింది. తిక్కారెడ్డి గ్రూపు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప, ఉరుకుంద ట్రస్టు బోర్డు మాజీ ఛైర్మన్ శివ మోహన్ రెడ్డి, కొట్రేష్ గౌడ్, కురుగోడు, రమేష్ గౌడ్, దొడ్డనగౌడ్, కుమ్మలనూర్ సర్పంచి వీరేష్, వీరన్న గౌడ్, సిద్ధు, రహిమాన్, రాజబాబు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. ఉల్లిగయ్య ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయంలో మంత్రాలయం ఇన్‌ఛార్జీ రాఘవేంద్ర రెడ్డి సోదరుడు రామకృష్ణారెడ్డి హాజరై జెండాను ఆవిష్కరించారు. సీనియర్ నాయకులు ఉల్లిగయ్య, రామకృష్ణారెడ్డి, సురేష్ నాయుడు, తుంగభద్ర బోర్డు ప్రాజెక్టు ఛైర్మన్ టిప్పు సుల్తాన్, తెలుగు రైతు రాష్ట్ర, జిల్లా కార్యదర్శులు అడివప్ప గౌడ్, వెంకటపతి రాజు, రామలింగ, రాజానందు, వీరేష్, చంద్ర మాట్లాడారు. మూడు దశాబ్దాలకు పైగా టిడిపికి సేవలందించిన సీనియర్ నాయకులు ఉల్లిగయ్యను గుర్తించి నామినేటెడ్ పోస్ట్ ఇవ్వాలని కోరారు. ఉల్లిగయ్య మాట్లాడుతూ... ఇలా మాట్లాడడం తప్పు అని, అందరూ క్షమించాలని తెలిపారు. పార్టీ కోసం క్రమశిక్షణతో పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సతీష్ నాయుడు, పట్టాభి, నీలకంఠ రెడ్డి, వీరేష్, చౌదరి బసవరాజు, హాల్వి హనుమంతు, కర్రి బసప్ప గౌడ్, మాణిక్ బాష, గోపాల్ నాయక్, మహాదేవ, పకీరయ్య, బదినేహాల్ నరసింహ పాల్గొన్నారు. **దేవనకొండ** మండలంలోని వివిధ గ్రామాల్లో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. దేవనకొండలో ఆలూరు ఇన్‌ఛార్జీ వీరభద్ర గౌడ్ గ్రూపునకు చెందిన టిడిపి నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున, ఈదుల



ఆలూరులో వైకుంఠం దంపతుల ఆధ్వర్యంలో...

దేవర బండ సుభాన్, బడిగింజల రంగన్న, ఆకుల వీరేష్, వెంకట స్వామి గౌడ్, రాజాసాబ్, మాజీ ఇన్‌ఛార్జీ వైకుంఠం శివప్రసాద్ గ్రూపు రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ ఛైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు, టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ వేర్వేరుగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెలమకూరు సర్పంచి భాస్కర్, రామారావు నాయుడు, ఉచ్చీరప్ప, మల్లయ్య, రాజశేఖర్ గౌడ్, తెర్నేకల్ చిన్న రాముడు, నాగేష్, తిమ్మప్ప, మాల బండ్లయ్య పాల్గొన్నారు. **కోసిగి**లోని స్టేట్ బ్యాంకు దగ్గర పట్టణ అధ్యక్షులు పంపాపతి అధ్యక్షతన టిడిపి జెండాను ఆవిష్కరించారు. టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి తనయుడు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి, యువ నాయకులు పాలకుర్తి సత్యనారాయణ రెడ్డి, తెలుగు వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు భరద్వాజ్ శెట్టి, రవితేజ శెట్టి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు సాతనూరు మంజునాథ్, మండల అధ్యక్షులు నాడిగేని మహాదేవ, సీనియర్ నాయకులు కొండగేని వీరారెడ్డి, నాడిగేని వీరారెడ్డి, వడ్డే రామయ్య, చిన్నభూంపల్లి మాజీ సర్పంచి నరసింహులు, జంపాపురం మాజీ సర్పంచి కృష్ణ, ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షులు సల్మాన్ రాజు, హనుమంతు, హుస్సేని, రాజు పాల్గొన్నారు. అలాగే టిడిపి మండల సీనియర్ నాయకులు పల్లెపాడు రామిరెడ్డి ఆధ్వర్యంలో తేరు బజారు దగ్గర కీర్తిశేషులు ఎన్‌టి.రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పాలాభిషేకం చేశారు. వక్రాని వెంకటేశులు, తోవి రామకృష్ణ, నాడిగేని చిన్న తాయన్న, నాడిగేని అయ్యన్న, సాతనూరు కోసిగయ్య, చింతలాగేని నర్సారెడ్డి, అర్జున్, అరివిలి వీరేష్, జ్ఞానేష్, సొట్టయ్య, ఖలందర్ పాల్గొన్నారు. **ఆస్పరి**లో టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ వైకుంఠం ప్రసాద్, వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపిపి రత్నమ్మ, సొసైటీ మాజీ డైరెక్టర్ కృష్ణ, టిడిపి నాయకులు సంజన్న, వీరేష్, హంపయ్య, సుదర్శన్, మహానంది, వీరేష్, శ్రీనివాసులు, రాకేష్, నరసప్ప, వెంకటేష్, ఉపేంద్ర పాల్గొన్నారు. అలాగే టిడిపి ఇన్‌ఛార్జీ వీరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు గాంధీ పార్క్ ముందు టిడిపి జెండాను ఎగరవేశారు. టిడిపి నాయకులు యుగంధర్, సతీష్, రామలింగప్ప, సీనియర్ నాయకులు చెన్నయ్య, యూత్ నాయకులు మహేష్, మారేష్, ఈశ్వర్, సాయి రామ్, శేఖర్, రాజు, సంజన్న, రవి పాల్గొన్నారు.



హాలహర్విలో వీరభద్రగౌడ్




కోసిగిలో



దేవనకొండలో



మంత్రాలయం...





కౌతాళంలో...





ఆదోనిలో గుడిసె కృష్ణమ్మ



మాట్లాడుతున్న ఉమాపతి నాయుడు



ఆదోనిలో భాస్కర్‌రెడ్డి



చిప్పగిరిలో



కర్నూలులో ఎన్‌టిఆర్‌కు నివాళ్లు అర్పిస్తున్న ఎంపి, ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి

ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

ఆదర్శ నేత ఎన్‌టిఆర్‌కు నివాళులు

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్‌టి రామారావు ఆదర్శనేతగా నిలిచారని టిడిపి కర్నూలు పార్లమెంటు జిల్లా అధ్యక్షులు పి.తిక్కారెడ్డి అన్నారు. శనివారం టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పార్టీ నాయకులు, కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, కొడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఎమ్మెల్సీ బిటి.నాయుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మంత్రులు కెఇ.ప్రభాకర్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, రాష్ట్ర డైరెక్టర్లు షేక్ ముంతాజ్, నంద్యాల నాగేంద్ర, ధరూర్ జేంస్, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు వై.నాగేశ్వరరావు యాదవ్, పోతురాజు రవికుమార్, కెవి.సుబ్బా రెడ్డి, పద్మలతరెడ్డి, కెఇ.జగదీష్, దాశెట్టి శ్రీనివాసులు, శ్రీనివాస్ భట్, నరసింహులు, నందిమధు, బషీర్, చంద్రకాంత్, సత్రం రామక్రిష్ణుడు, మల్లెల పుల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎన్‌టిఆర్ సర్కిల్‌లో పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టి.రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయం ఆవరణలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టిడిపి 43వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సంధర్భంగా కేక్ కట్ చేశారు. నియోజకవర్గముల వారీగా ఎంపిక చేసిన టిడిపి సీనియర్ నాయకులను సన్మానించారు.



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

ఎం.పి కార్యాలయంలో : కర్నూలు ఎం.పి కార్యాలయంలో టిడిపి జెండాను ఎం.పి బస్తిపాటి నాగరాజు ఆవిష్కరించారు. గ్రామ సర్పంచి కృష్ణ మాధవి, రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, టిడిపి నాయకులు రఫీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిఎన్‌టియు సి కార్యాలయంలో: తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి నరసింహులు తో కలిసి జెండాను ఆవిష్కరించారు. టిడిపి సీనియర్ నాయకులు గూడూరు వడ్డే నాగేంద్రను శాలువ పూలమాలతో సత్కరించారు.

గూడూరు : గూడూరు నగర పంచాయతీ లో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గల దస్తగిరి పాత బస్టాండ్ ఆవరణలో టిడిపి జెండాను విష్కరించారు. ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, కూడు గూడు గుడ్డ అందరికీ అందాలని సమాజం మే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న నినాదాలతో ఎన్‌టిఆర్ టిడిపిని స్థాపించారన్నారు. టిడిపి నాయకులు , స్థానిక కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కర్నూలు హాస్పిటల్ : కల్లూరు అర్బన్ నంద్యాల చెక్‌పోస్ట్ సర్కిల్‌లో టిడిపి జెండాను ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆవిష్కరించారు. ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు.కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి , రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి అడ్వకేట్ నాగమునీ, పాల్గొన్నారు. ఉలిందకొండ, సల్కాపురం , పందిపాడు, దొడ్డిపాడు గ్రామాలలో కూడా టిడిపి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 29వ డివిజన్‌లో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఎన్టీఆర్ ఆదర్శాలను నిలబెడదాం

కర్నూలు క్రైమ్ : టిడిపి వ్యవస్థాపకులు ఎన్‌టిరామారావు ఆశయాలను, ఆదర్శాలను నిలబెడదామని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం కర్నూలు మండలం సూదిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ టిడిపి నాయకులతో కలిసి టిడిపి జెండాను ఆవిష్కరించారు. కేకును కట్ చేసి సంబరాలు చేశారు.

మద్దికేర : మద్దికేరలో టిడిపి ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు జిల్లా టిడిపి పార్లమెంట్ కార్యదర్శి గూడూరు ధనంజయుడు తెలిపారు. బస్టాండ్ ఆవరణలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పెరవలి ఎడవల్లి బురుజుల అగ్రహారం గ్రామాల్లో టిడిపి జెండాను ఆవిష్కరించారు.

పత్తికొండ : 43ఏళ్ళుగా బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం టిడిపి పనిచేస్తుందని పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ పేర్కొన్నారు. పత్తికొండలో టిడిపి నాయకుడు పుండుకూరు బ్రహ్మయ్య ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ వద్ద ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.చక్రాల రోడ్డు, తేరు బజార్ ప్రాంతాల్లో టిడిపి జెండాను పత్తికొండ ఎమ్మెల్యే ఆవిష్కరించారు.



పత్తికొండలో టిడిపి జెండా ఎగురవేసిన కెఇశ్యాంకుమార్

సి బెళగల్ : సి బెళగల్ మండలంలో వర్గ రాజకీయాల నడుమ టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు సాగాయి. ధనుంజయ, బాలాజీ వర్గం ఎన్టీఆర్ పార్కులో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బస్టాండ్ సర్కిల్ లో మరోవర్గం జెండావిష్కరణ ఘనంగా చేపట్టారు.



నారాయణలో ఉగాది, రంజాన్ వేడుకలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

నగరంలోని స్థానిక మాధవ్ నగర్ లోని నారాయణ పాఠశాలలో ప్రిన్సిపల్ మహమ్మద్ ఆల్తాఫ్ అధ్యక్షతన శనివారం ముందస్తు ఉగాది, రంజాన్ పండగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు క్లస్టర్ ప్రిన్సిపల్ అన్వర్‌బాష ముఖ్య అతిథిగా హాజరై విధ్యార్థులకు ఉగాది, రంజాన్ పండగల విశిష్టతను వివరించారు. ఉగాది, రంజాన్ పండగలను విద్యార్థులు వారివారి సంప్రదాయాల ప్రకారం పూజించి సోదర భావంతో ఆలింగనం చేసుకుని సంబరాలు చేసుకున్నారు. ఎడి వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరి, రాధ పాల్గొన్నారు.

పదోతరగతి పరీక్షకు 117 మంది గైర్హాజరు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా శనివారం జరిగిన వొకేషనల్ సబ్జెక్టులో 117 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. పరీక్షలు పకడ్బందీగా ఎటువంటి అసౌకర్యాలు లేకుండా నిర్వహిస్తున్నట్లు డిఇఒ ఎస్.శామ్యూల్ పాల్ వెల్లడించారు.

తాగునీటి సమస్య తలెత్తకూడదు : సిపిఎం

ప్రజాశక్తి- కోడుమూరు రూరల్



కోడుమూరు పట్టణంలో ,వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకూదని సిపిఎం నాయకులు అన్నారు. హంద్రీ నదిలో నీటి లభ్యతపై వామపక్షాలు పరిశీలన చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జి నాయకులు, బి కృష్ణ, మండల కార్యదర్శి బి.రాజు, ఎఐటియుసి మండల కార్యదర్శి మద్దూరు చిన్న రాముడు, సిపిఎం జిల్లా కమిటీ నాయకులు గఫూర్మియా, సిపిఎం మండల కార్యదర్శి కె. రాజు, సిఐటియు మండల కార్యదర్శి బజ్జీల వీరన్న లు పరిశీలన చేశారు. వారు మాట్లాడుతూ, వేసవికాలం వచ్చిన ప్రతిసారి, కోడుమూరు పట్టణానికి తాగునీటికి తీవ్రమైన సమస్య నెలకొంటుందని ,తాగునీటి సమస్య పరిష్కారానికి , ఏ ప్రభుత్వాలు కూడా పనిచేయలేదని వారు విమర్శించారు. హంద్రీ మొత్తం జమ్ముతో నిండిపోయిందని, ఎడారిగా మారిందన్నారు.

సహకారం ఆయన నైజం

-ఉద్యోగం చిన్నదైనా మనసు పెద్దది
-నిబద్ధత నిరాడంబరత జీవన విధానం
-ఎస్‌బిఐ సీనియర్ హెడ్ మెసెంజర్ బంగి శ్రీనివాసులు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

సంపద కలిగి ఉన్న తోటి వారికి సాయపడాలన్న గుణం ఏ కొందరికో మాత్రమే ఉంటుంది. అవతలి వ్యక్తి ఎవరు ఏమిటి అని కాకుండా ఉన్నదాంట్లో తోటి వారికి సహాయ పడాలనే పెద్ద మనసు ఆయనది. ఉద్యోగం, కుటుంబం రెండు కళ్ళుగా భావించి తన జీవన బండిని ముందుకు సాగిస్తూ అటు కుటుంబ ఇటు ఉద్యోగం ఇరు పార్శ్వాలను సమన్వయం చేసుకుంటూ అందరి అభిమానాన్ని సంపాదించిన అందరివాడు ఆయన. ఇంతకీ ఆయన ఎవరో కాదు.. కర్నూల్ నగరం బుధవార పేట వాసి ఎస్‌బిఐ శాఖలో సీనియర్ హెడ్ మెసెంజర్ బంగి శ్రీనివాసులు. ఆయన ఉద్యోగ విరమణ అయిన నేపథ్యంలో ఆయన గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం.

బంగి శ్రీనివాసులు 1965 మార్చి 6న కర్నూలు నగరం బుధవారపేట కు చెందిన భంగినారాయణ, బంగి బాల నాగమ్మల గారాలపట్టి. ఆయన తన విద్యాభ్యాసాన్ని బుధవారం పేటలోని ఆదిఆంధ్ర అప్పర్ ప్రైమరీ పాఠశాలలో టెన్త్ క్లాస్ వరకు చదువుకున్నారు. ఆపై ఇంటర్ కోల్స్ కళాశాలలో పూర్తి చేశారు. తండ్రి ప్రభుత్వ చిరుద్యోగిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ, పిల్లలను చదివిస్తూ వచ్చారు. 1984లో శ్రీనివాసులు తన ఉద్యోగ పర్వాన్ని టెంపరరీ మెసెంజర్ గా ట్రెజరీ శాఖలో హైదరాబాదులోని ఎన్‌టిసి బ్రాంచ్‌లో ప్రారంభించారు. 1997లో మెసెంజర్ గా ఆయన రెగ్యులర్ అయ్యారు. 8 ఏళ్లుగా అక్కడ సేవలందించిన ఆయన నందికొట్కూరు, వెల్దుర్తి, కర్నూలు ట్రెజరీ కార్యాలయాల్లో వరుసగా పని చేస్తూ వచ్చారు. ఆ తర్వాత సీనియర్ హెడ్ మెసెంజర్‌గా గూడూరుకు బదిలీ అయ్యారు. అనంతరం కె.నాగలాపురానికి బదిలీ అయి ఇప్పటి వరకు సేవలందిస్తున్నారు. ఆయన వ్యక్తిగతంగా సౌమ్యుడు. వృత్తిలో నిబద్ధత కలిగినవాడిగా తోటి ఉద్యోగులు ప్రస్తావిస్తుంటారు. ఆర్భాటాలకు ఆడంబరాలకు ఆయన ఎప్పుడూ దూరంగానే ఉంటారు. చేసేది ఉద్యోగం చిన్నది అయినా తన తోటి వారిని ఆదుకోవడంలో తన మనసు ఎంతో విశాలమైందని ఆయన చేసే చర్యలే చెప్తుంటాయి. అందుకు ఆయన పని చేసే ప్రాంతంలో తన తోటి ఉద్యోగికి కష్టమొచ్చిందని తెలియగానే, సాటి ఉద్యోగికి ఇబ్బంది తలెత్తకూడదన్న నెపంతో తన వద్ద ఉన్న బంగారాన్ని సైతం తాకట్టు పెట్టి తన సహచర ఉద్యోగి కష్టాన్ని తీర్చి కాపాడిన ఘటన ఆయనకున్న పరోపకార తత్వాన్ని తెలియజేస్తుంది. ఇది అతని జీవితంలో ఒక ఉదాహరణ మాత్రమే. ఇలాంటి ఎన్నో సహాయ సహకారాలు తన జీవితంలో పరిపాటి.



బంగి శ్రీనివాసులు దంపతులను అభినందిస్తున్న విద్యాసాగర్, నాగులాపురం మేనేజర్

ఇచ్చిన బాధ్యతను ఏమాత్రం అలసత్వం లేకుండా నిమగ్నమై పూర్తి చేయడం ఆయన నైజం. హైదరాబాదులో ఎన్ ఎఫ్ సి బి లో పనిచేస్తున్న సమయంలో శాఖ విధించిన టార్గెట్‌ను నెరవేరుస్తూ రూ. 105 కోట్లు డిపాజిట్లను టీం వర్క్ గా సేకరించి లక్ష్యాన్ని పూర్తి చేశారు. ఇది ఆయన నిబద్ధతకు నిదర్శనం. ఇది తన జీవితంలో తనకెంతో గుర్తింపును తెచ్చి పెట్టింది. ఉద్యోగ బాధ్యతలే కాకుండా తోటి ఉద్యోగులకు అండగా నిలిచేందుకు ఉద్యోగ సంఘంలో ఎస్‌బిఐ ఈ బ్రాంచ్ ఆఫీస్ బేరర్గా లోకల్ సెక్రెటరీగా నాయకత్వ బాధ్యతలను కూడా ఆయన నిర్వహించారు. తన మొదటి భార్య అనారోగ్యంతో మతి చెందారు. తన మొదటి భార్య పిల్లలను కన్న పిల్లల్లా ఆలీస్తూ, పాలించిందన్నారు. తన ఉద్యోగ ప్రస్థానానికి కుటుంబ నిర్వహణకు తన రెండవ సతీమణి బంగి పద్మావతి ఓవైపు సామాజ సేవ, మరోవైపు కుటుంబ నిర్వహణను చేపడుతూ చేదోడు వాదోడుగా ఉంటూ వస్తున్నారు. తన విజయానికి ఆమె వెన్నెముకగా నిలిచిందని ఆయన తన ప్రేమను భార్య పట్ల ప్రకటించారు. తాను జన్మస్థలంలోనే ఉద్యోగ విరమణ చేస్తుండడం తనకెంతో గర్వకారణంగా ఉందని ఆనందాన్ని వ్యక్తపరిచారు.

నిబద్ధత కలిగిన వ్యక్తి : కుటుంబ సంరక్షణ విషయంలో ఎలాంటి ఏ చిన్న సమస్య ఎదురైన అన్ని తానే పరిష్కరిస్తారు. తన ఉద్యోగ జీవితంలోనూ ఎంతో నిబద్ధత కలిగి పని చేశారు. ఏనాడు ఎలాంటి అరమరికలు లేకుండా అన్యోన్యంగా జీవిస్తూ వచ్చామని పద్మావతి చెప్పారు.

నాగులాపురంలో అభినందన సభ


బంగిశ్రీనివాసులు ఉద్యోగ విరమణ సభ నాగులాపురం వద్ద ఘనంగా నిర్వహించారు. ఎన్‌సిబిఇ రాష్ట్ర నాయకులు విద్యాసాగర్ ,గూడూరు మేనేజర్ భరత్ కుమార్ , నాగలాపురం మేనేజర్ రామచంద్రుడు పాల్గొన్నారు. శ్రీనివాసులు సేవలను కొనియాడారు. కార్యాలయ సిబ్బంది , సహచరులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. ఆయనకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో వివిధ ప్రజా సంఘాల నాయకులు పి నిర్మల, టి.రాముడు,ఎం.రాజ శేఖర్, అరుణ,గురుశేఖర్,ప్రజాశక్తిజనరల్ మేనేజర్ టి.నరసింహా, ఎడిషన్ ఇచ్‌ఛార్జి పానుగంటిం చంద్రయ్య, సీనియర్‌జర్నలిస్టు బి.గోరంట్లప్ప, ప్రజాశక్తి సిబ్బంది, శ్రీనివాసులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సాపియంట్ సైనిక్ అకాడమీ విద్యార్థుల అద్భుత విజయం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలో నందికొట్కూరు రోడ్ వైపు సనత్ నగర్లో స్పందన కాంప్లెక్స్ లో ఉన్న సాపియంట్ సైనిక్ అకాడమీ విద్యార్థులు నవోదయ విద్యాలయ సమితి ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు. 2025 జనవరి 18న నిర్వహించిన ఈ పరీక్షలో అకాడమీకి చెందిన నలుగురు విద్యార్థులు విజయాన్ని సాధించడం గర్వకారణం. ఈ విజయం వారి కఠిన శ్రమ, పట్టుదల, అకాడమీ అందించిన సమగ్ర శిక్షణకు నిదర్శనం. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ అకాడమీ వ్యవస్థాపకులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. స్పెషల్ బ్రాంచి డిఎస్‌పి మహబూబ్‌బాష, సంస్థ అధికారి మాట్లాడుతూ, "మా విద్యార్థులు సాధించిన ఈ ఘనత అకాడమీ యొక్క అంకితభావాన్ని, ఉత్తమ విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తోందన్నారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ఇలాంటి విజయాలు సాధించాలని ఆశిస్తున్నాంమని తెలిపారు. విద్యార్థుల విజయం కుటుంబ సభ్యులకు కూడా గర్వ కారణంగా మారిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మరింత ఎదగాలని, భవిష్యత్తులో గొప్ప స్థాయికి చేరాలని అకాడమీ తరపున శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు బి తేజేశ్వర్ రెడ్డి , జి భానుచరణ్, జి యశస్విని, ఇ శివ కుమార్ గౌడ్ లను డిఎస్‌పి , ఇదితరులు అభినందించారు.





డిఇఒకు వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు

రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

టెన్త్ మూల్యాంకనానికి సంబంధించిన రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవికుమార్ నవీన్ పాటి డిఇఒను కోరారు. శనివారం టెన్త్ మూల్యాంకనంపై ఉపాధ్యాయ సంఘాలతో డిఇఒఎస్ శామ్యూల్ పాల్ సమావేశం అయ్యారు.యుటిఎఫ్ నుండి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవికుమార్ నవీన్ పాటి లు పాల్గొని పలు సమస్యలను డిఇఒ దృష్టికి తీసుకువెళ్లారు. టెన్త్ మూల్యాంకనంలో పాల్గొనే ఉపాధ్యాయులకు కొత్తబాష నుండి మూల్యాంకనం కేంద్రమైన క్రీడో పాఠశాల వరకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. మూల్యాంకన కేంద్రంలో ఉపాధ్యాయులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలన్నారు. వీటన్నిటిపై స్పందిస్తూ డిఇఒ మాట్లాడుతూ మూల్యాంకనంలో పాల్గొనే ఉపాధ్యాయులకు వెంటనే రెమ్యూనరేషన్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

కేర్ పాలి క్లినిక్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి.రాజశేఖర్ రెడ్డి.

ప్రజాశక్తి - కర్నూల్ హాస్పిటల్



కేర్ పాలి క్లినిక్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి.రాజశేఖర్‌రెడ్డి రెండుతెలుగు రాష్ట్రాల ప్రజలకు ,ప్రజాశక్తి పాఠకులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ విశ్వావాసునామ సంవత్సరం అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. కేర్ పాలి క్లినిక్‌లో డయాబెటిక్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్, గైనకాలజీ, ఈ ఎన్ టి, కంటి, ఊపిరితిత్తుల వ్యాధులకు సంబంధించి అనుభవజ్ఞులైన డాక్టర్ల చూస్తారని అన్నారు.

తాగునీటి ఎద్దడిపై నివేదిక ఇవ్వండి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో గ్రామాల్లో నెలకొన్న తాగునీటి ఎద్దడి పై రెండు రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శనివారం , ఆర్‌డిఒలు, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు, తహాశీల్దార్లతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు తాగునీటికి ఎక్కడ ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వారంలోపు ఆయా మండలాల్లోని అన్ని గ్రామాలను సందర్శించి తాగునీటి లభ్యత అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన గ్రామాల్లో ట్రాన్స్‌పోర్టేషన్ చేయాలని సూచించారు. డివిజన్ స్థాయిలో ఆర్‌డిఒలు కంట్రోల్ రూములను ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా జిల్లా స్థాయిలో కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇని ఆదేశించారు. ఆదోని, ఆలూరు లో కూడా నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్, ఎంపిడిఒలను ఆదేశించారు.ఉపాధి హామీకి సంబంధించి వేతన దారులకు పనులు కల్పించడంలో అలసత్వం వహించరాదన్నారు. నీటి సంరక్షణ పనులకు సంబంధించి చెక్ డ్యాం, రాక్ఫిల్ డ్యాం, పర్కొలేషన్ ట్యాంక్, ఫాంఫాండ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ బి.నవ్య మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు, రీ సర్వే గ్రామ సభల్లో వచ్చిన అర్జీలను పరిష్కరించామన్నారు. కేవలం రీఓపెన్ కేసులు మాత్రమే పెండింగ్ ఉన్నాయని, వాటిని కూడా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. టెలికాన్ఫరెన్స్ లో జిల్లా పరిషత్ సిఇఒ నాసర రెడ్డి, డ్వామా పిడి వెంకటరమణయ్య, అదనపు డిఎంహెచ్ఒ డాక్టర్ భాస్కర్, ఎస్ఇ ఆర్‌డబ్ల్యుఎస్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



రంజాన్‌కిట్లను పంపిణీ చేస్తున్న కలెక్టర్ రంజిత్‌బాష

రంజాన్ కిట్లను అందజేసిన జిల్లా కలెక్టర్

ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కర్నూలు జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాష చేతుల మీదుగా పలువురికి రంజాన్ కిట్లను అందజేశారు. జిల్లా అధ్యక్షులు షేక్ మొహమ్మద్ రియాజ్ బాష,జనరల్ సెక్రెటరీ మౌలిబాష , ఫైనాన్స్ సెక్రటరీ ఎస్. షఫీ అహ్మద్ ఆధ్వర్యంలో, దాదాపుగా 200 మందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్ లైన హెచ్ జాకీర్ హుస్సేన్ , ఎజాస బాష , మక్బూల్ అహ్మద్ , గౌస్ మొహిద్దిన్ పాల్గొన్నారు



పత్తిఓబులయ్య



ఎస్‌డివి.అజీజ్



డాక్టర్ హరికిషన్

కర్నూలు కవులకు రాష్ట్రస్థాయి పురస్కారాలు

పత్తిఓబులయ్యకు కళారత్న, ఎస్‌డివి అజీజ్, డాక్టర్ హరికిషన్‌లకు ఉగాది పురస్కారాలు

ప్రజాశక్తి-కర్నూలు కల్చరల్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశ్వావసునామ సందర్భంగా కర్నూలుకు చెందిన కవులకు రాష్ట్రస్థాయి పురస్కారాలను ప్రకటించింది. పద్య, నాటక రచయిత, నటుడు,లలితకళాసమితి అధ్యక్షులు పత్తిఓబులయ్యకు కళారత్న ప్రకటించారు. చరిత్ర రచయిత ఎస్‌డివి అజీత్‌కు, బాలసాహిత్యంలో విశేషంగా కృషి చేస్తున్న డాక్టర్ ఎం.హరికిషన్‌కు ఉగాది పురస్కారం ప్రకటించారు. ఆదివారం విజయవాడలోని తుమ్మలపల్లికళాక్షేత్రంలో పురస్కారాలను అందుకోనున్నారు.

ప్యూర్ కొత్త షోరూమ్ ప్రారంభించిన మంత్రి టిజిభరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్



ఎలక్ట్రిక్ మొబిలిటీ, స్వచ్ఛ ఇంధన ఆవిష్కరణలలో అగ్రగామిగా ఉన్న ప్యూర్, కర్నూలు నగరంలోని ఎమ్మిగనూరు రోడ్డు గురురాఘవేంద్ర నగర్ లో నూతన షోరూమ్‌ను ఏర్పాటు చేశారు. పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార ప్రాసెసింగ్ శాఖల మంత్రి టిజి. భరత్ హాజరై ప్యూర్ షోరూమ్ ను ప్రారంభించారు. ప్యూర్ సహ వ్యవస్థాపకుడు - సిఇఒ రోహిత్ వదేరా, షోరూం నిర్వాహకులు సోమశేఖర్ మాట్లాడుతూ కొత్త షోరూమ్ పర్యావరణ అనుకూలమైన , స్వచ్ఛమైన , అతి తక్కువ ఖర్చుతో కూడుకున్న రవాణా పరిష్కారాలు , ఇంధన నిల్వ ఉత్పత్తుల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీరుస్తూ ప్యూర్ పూర్తి ఉత్పత్తి శ్రేణిని ప్రదర్శిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్యం , ఆహార ప్రాసెసింగ్ శాఖల మంత్రి టిజి.భరత్ ఈ ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. ఈ ప్రాంతం సస్టెయిన బిలిటీ లక్ష్యాలకు దోహదపడుతున్న ఎలక్ట్రిక్ మొబిలిటీ , ఇంధన నిల్వ ఉత్పత్తులలో కంపెనీ కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు.కర్నూలులోని ఈ కొత్త షోరూమ్ పర్యావరణ అనుకూల రవాణా, నమ్మకమైన ఢ్రూహ ఇంధన ఉత్పత్తులతో ఆంధ్రప్రదేశ్ పౌరులను శక్తివంతం చేయాలనే అచంచలమైన నిబద్ధతను ప్రదర్శిస్తుంది అని ప్యూర్ సహ వ్యవస్థాపకుడు సిఇఒ రోహిత్ వదేరా అన్నారు.

ఏప్రిల్ ఒకటి నుండి ఇంటర్ తరగతులు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టర్ ట్

ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సర తరగతులు ప్రారంభం అవుతాయని ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు 2025-26 అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం అయిందని పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్థానిక బిక్యాంప్ ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కళాశాలలో అకౌంటింగ్ , టాక్సేషన్ ,, ఆఫీసు అసిస్టెంట్ షిప్ , కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (సిఎస్ఇ) , ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ టెక్నీషియన్ (ఇఇటి) , కమర్షియల్ గార్మెంట్ టెక్నాలజీ (సిజిటి) , మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (ఎమ్ఎల్.టి) , మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ ఫిమేల్ (ఎమ్.పి.హెచ్. డబ్ల్యూ) కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరడానికి కళాశాలకు వచ్చి ఆఫీసు లో సంప్రదించాలని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులకు కళాశాల కు సమీపంలో ప్రభుత్వ హాస్టల్ సౌకర్యం ఉందన్నారు.